Reg. No. M. 3152.

జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును.

సంపుటం 5 సంచిక 35 | నెల్లూరు 6-11-36 శుక్రవారము | సం॥ చందా 3-0-0 విడిప్రతిక ఒక అణా

కాంగ్రెసు మ్యానిఫెస్టో

ఈనెల 22-వ తేదీని బొంబాయిలో సమావేశమైన అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు ఎన్నికల ప్రచారమునకై ఈ క్రింది 'మ్యానిఫెస్టోను' ప్రకటించినారు:—

ఇప్పటికి యేబదియేండ్లనుండియు ఇండియను నేషనల్ కాంగ్రెసు భారతదేశ స్వాతంత్ర్యము కొరకు పాటుపడుచు వచ్చినది. ఆయేడుకంటె ఆయేడు దేశములో జాగృతిబలము అధికమయ్యెను. భారత ప్రజల జాతీయతాశక్తి అంతకంత కధికముగ కాంగ్రెసు ద్వారమున బహిర్గతమై కాన్పించి, దేశమును పీల్చి పిప్పిచేయుచున్న బ్రిటిషు ఇంపీరియలిజమువలని బాధను తుదముట్టించుటకు ఆశయము వృద్ధిపొంద నారంభించెను. అందువలన కాంగ్రెసునకు ప్రభుత్వముతో సంఘర్షణ తప్పినదికాదు. గడచిన 16 సంవత్సరముల లోను కాంగ్రెసు జాతీయ స్వాతంత్ర్యమునకై మహత్తరమైన ఉద్యమముల నడపెను. జనసామాన్యములో అహింసాపూర్వకమైన క్రియాశక్తిని ఉద్భవింపజేసి, త్యాగముచేతను తపస్సుచేతను స్వాతంత్ర్య పదమునకు బాటలు వేయ యత్నించెను. కాంగ్రెసు పూరించిన శంఖారావమునకు భారత ప్రజలు తండోపతండములుగ కదలివచ్చి కార్యశూరులై నడుములు బిగించి తమకుగల స్వాతంత్ర్యము హక్కులను స్థిరపరచుకొనిరి. ఆ సమరమింకను ముగియలేదు. భారతదేశము సర్వస్వతంత్రముగు వరకు ఆ సమరము ముగియదు.

ఆర్థిక దుర్దశ.

ఇటీవల ఇతర ప్రపంచముతోబాటు భారతవర్షముకూడ ఎన్నరాని ఆర్థిక దుర్దశకు పాల్పడినది. అన్ని తరగతుల ప్రజలు నానాటికి కృంగిపోవుచున్నారు. అసలే దరిద్రులైన జనసామాన్యము మరింత దారిద్ర్యములోనికి దిగబడిపోవుచున్నారు. స్వల్ప సంస్కరణములతో నీ యీపరిణామము తప్పునదికాదు. కర్షకులు, పారిశ్రామిక వేత్తలు, కర్మకారులు, పెద్దవ్యాపారస్థులు, చిన్నవ్యాపారస్థులు, విద్యార్థులు— అందరు నీ దరిద్రదేవతకు బలియగుచున్నవారే. ఇట్టి స్థితిలో జాతీయస్వాతంత్ర్యము మనకు అత్యంతావశ్యకమై కన్పట్టుచున్నది. ఏలయన, మన ఆర్థిక సమస్యలు మన సాంఘిక సమస్యలు మనము పరిష్కరించుకొని, దేశమును నానాటికి క్షీణగతికి దెచ్చుచున్న బాహిరశక్తులను పారద్రోల వలెనన్న, మనకు అధికారము అవసరము. జాతీయ స్వాతంత్ర్యమును పొందినగాని అట్టి యధికారము మనకు లభింపదు.

ఆర్థిక దురవస్థ యధికమై జాతీయ ...మును విజృంభింపజేసినకొలది, భారత ప్రజలు ప్రభుత్వము వారి తీవ్రమైన నిర్బంధ విధానమునకు లోనుగావలసివచ్చెను. సివిలు స్వాతంత్ర్యములకు భంగపాటులు వాటిల్లెను. మన దేశములో ఇంపీరియలిస్టు బంధములు క్రమేణ సడలుటకు బదులు అంతకంతకు బలపడుచున్నవి. బ్రిటిషు ప్రభుత్వమువారు 1935 సం॥పు ఇండియా గవర్నమెంటు చట్టమును ప్యాసుచేసి తద్వారా ఈ శృంఖలములతో ఇండియాను శాశ్వతముగా బంధించి యుంచవలెనని చూచుచున్నారు.

అంతర్జాతీయ వ్యవహారములలో, గండముపై గండములు వచ్చి పడుచున్నవి. ప్రపంచయుద్ధము తిరిగి తలచూపెడి చిహ్నములే యెల్లెడల గాన్పించుచున్నవి. ఈ సందర్భమును గమనించియే లక్నో కాంగ్రెసు ప్రపంచయుద్ధములో ఇండియా యేమాత్రమును పాల్గొనజాలదనియు, అట్టి స్వాతంత్ర్య సంపాదనమే దాని పరమలక్ష్యమనియు నిస్సంకోచముగ ప్రకటించినది.

క్రొత్త చట్టము

నూతన రాజ్యాంగవిధానమును కాంగ్రెసు పూర్తిగా నిరాకరించివైచెను. బయటివారిచే ప్రవేశపెట్టబడు రాజ్యాంగవిధానము భారతీయులకు ఒప్పుదలయైన రాజ్యాంగవిధానము కాదు. భారత జాతి స్వతంత్రజాతిగా మొదట పరిగణింపబడవలెను. ప్రజలచే యెన్నుకొనబడిన కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లియే రాజ్యాంగవిధానమును నిర్మింపవలెను.

ప్రజాసంకల్పము క్రియారూపము దాల్చవలెనన్నచో, ప్రజలే క్రియాశక్తిని పెంపొందించుకొనవలెను. కాంగ్రెసు సీవిమయమును మొదటినుండియు నుద్ఘాటించుచునే యున్నది. దీనిని లక్ష్యముగ నుంచుకొనియే కాంగ్రెసు శాసనసభలకు బయట మహోద్యమముల నడిపినది. ఇట్టి సంఘటనాశక్తిని వృద్ధిపరచి ప్రజానీకమేయుటలోనే సరియైనబలము దీపొందునని కాంగ్రెసు విశ్వాసము.

ఇప్పటికిని కాంగ్రెసు ఈవిశ్వాసము కలిగియున్నది. కాని, ప్రస్తుత సందర్భముల యందు సాధనములలో కొంతమార్పు చేయవలసి వచ్చినది. జాతీయతకు విరుద్ధములైన శక్తులు దేశములో విజృంభింపకుండచేయుటకు కాంగ్రెసు రాబోవు రాష్ట్రీయశాసనసభల యెన్నికలలో పాల్గొనుటకు నిశ్చయించినది. కాంగ్రెసువారు శాసన సభలకు పోవునది క్రొత్త చట్టమును బలపరచుటకు గాదు: క్రొత్త చట్టము నెదుర్కొని యెట్లయినను దానిని తుదముట్టింప ప్రయత్నించుటకు. శాసన సభలకు బయట ప్రజాశక్తి నిర్విరోధముగ విజృంభింపగల్గుటకు గాను శాసనసభల నుపయోగింపవలయునని కాంగ్రెసు సంకల్పము. స్వాతంత్ర్య సిద్ధిని సంపాదించుటకు అత్యవసరమైన నైతికబలమును, అధికారప్రాబల్యమును దేశములో నుద్దీపింప చేయుటకు శాసన సభల నుపయోగించవచ్చును.

సివిలు లిబర్టీ

బ్రిటిషువారు మొదలయిన వారియొక్క ప్రయోజనములను కాపాడుటకు కాపుదలలనియు, ప్రత్యేకాధికారము లనియు క్రొత్త చట్టములో చేర్పబడియుండుటచే, శాసనసభా వ్యవహారముల వలన చెప్పుకోదగిన లాభములేవియు భారత ప్రజలకు కలుగవనుమాట నిజము. దేశములో ప్రధానసమస్యలయిన దారిద్ర్యమును నిర్వ్యాపారతను నిర్మూలించుట కీనూతన శాసనసభలు ఎంతమాత్రము సమర్థములు కావు. కాని, ప్రజాశ్రేయమునకు భంగకరముగ బ్రిటిషు ఇంపీరియలిజము వీనినుపయోగించుకొని యెంతేని యనర్థము దెచ్చిపెట్టవచ్చును. ఇట్టి యనర్థము రాకుండ చేయుటయే కాంగ్రెసు శాసన సభలలో ప్రవేశించి చేయబోవు ప్రయత్నము. ప్రజాస్వత్వములకు నిరోధకములగు శాసనములు, ఆర్డినెన్సులను, ఆక్టులను రద్దు చేయించుటకు సర్వవిధముల కాంగ్రెసు ప్రతినిధులు ప్రయత్నింపగలరు. సివిల్ లిబర్టి సంస్థాపనమునకు, రాజకీయ నిర్బంధితులయొక్కయు డిటెన్యూలయొక్కయు విముక్తికి గట్టికృషి చేయగలరు. గడచిన జాతీయసమర సంగర్భమున రైతుజనులు, పట్టినవారందరు పొందినవష్టములకు పరిహారము లిప్పించుటకు తగిన ప్రయత్నములు జరుగును.

1931 కరాచీ కాంగ్రెసులో ప్రకటితమైన ప్రాథమిక హక్కుల తీర్మాన [illegible] తద్వారా కాంగ్రెసుయొక్క లక్ష్యము నిరూపించబడెను. దుర్భరదారిద్ర్యములో మునిగిపోవుచున్న రైతుజనము నుద్ధరించుటకు సాధనవిధానములను యోగ్యప్రణాళికను రూపొందించుటకై వివిధరాష్ట్రీయ కాంగ్రెసు సంఘములు నియోగింపబడెను. రాష్ట్రసంఘముల సూచనలను సమన్వయపరచి అఖిలభారత కాంగ్రెసు సంఘమువారొక ప్రణాళికను తయారుచేయుదురు. అయ్యది త్వరలో నే ప్రకటింపబడును.

కర్షకులు — కార్మికులు

ఇందునుగూర్చి కాంగ్రెసుయొక్క వైఖరియెట్టిదో కరాచీ తీర్మానములో సూచింపబడియే యున్నది. భూమిశిస్తుల పద్ధతులను, శిస్తువిధానములను సంస్కరించుటయు, రైతులకు వ్యవసాయ ఋణభారమును తగ్గించుటయు కాంగ్రెసు కోరుచున్నది. చిన్నరయితులు చెల్లించే కట్టుబడి శిస్తును తగినంతగా తగ్గించవలసియున్నది. వ్యవసాయము లాభదాయకముగాని సరిచిన్న భూములకు కట్టుబడి శిస్తు పూర్తిగా తీసివేయవలసియున్నది. రైతుఋణముల డిక్రీల ఈ యిబ్బందికాలములో నే కొంత నవరము 'మారటోరియము' ను అమలులో పెట్టి ఋణతీర్మానమునకై చౌకవడ్డీలతో తగినవసతి సౌకర్యములను ప్రభుత్వము కలుగజేయవలసియున్నది. కమతదారులకు, జిరాయితీదారులకు వలెనే చిన్న చిన్న ఇనాముదారులకు వీరకర్తలకుగూడ ఈ సౌకర్యములను కలుగ చేయుట అవసరము. ఫ్యాక్టరీలలో పనిచేయు కర్మకారులకు తగినంతజీతము ఏర్పాటు చేయుట; అంతర్జాతీయ నిబంధనల ప్రకారము దేశపరిస్థితుల ననుసరించి రోజునకెన్ని గంటలు పనిచేయించవచ్చునో నిర్ణయించుట; యజమానులతో వివాదములు వచ్చినపుడు పరిష్కారముల చేయుటకు తగినవ్యవస్థల నేర్పరచుట; వార్ధక్యము, వ్యాధిగ్రస్తత, నిర్వ్యాపారత్వము తటస్థించినప్పుడు జీవనోపాధికై తగు ఏర్పాటులు చేయుట; కార్మికసంఘముల నేర్పరచుకొని అవసరమైనపుడు సమ్మెలుజరిపి తద్వారా తమ ప్రయోజనముల గాపాడుకొనుటకు కర్మకారులకు హక్కులనొసంగ చేయుట;—ఇత్యాది మహాసమస్యలు కర్మకారుల కావశ్యకములని కాంగ్రెసుయొక్క మతము.

స్త్రీలు — పురుషులు

న్యాయశాస్త్రవ్యవహారములలో గాని, రాజకీయ వ్యవహారములలో గాని, ఇతరములైన యే

మిగత కొంత 12 పేజీలో చూడుడు.

జస్టీసుపార్టీలో జస్టీసులేదు! పీపుల్సుపార్టీలో ప్రజలులేరు!!

చెరుకువాడ లక్ష్మీనరసింహంగారి ఉపన్యాసము.

[గత నెల 24 తేది వేటపాలెంలో సారస్వత నికేతనము వార్షికోత్సవ సందర్భమున చెరుకువాడ లక్ష్మీనరసింహంగారుపన్యసించుచూ యిటుల తెల్పిరి]

జస్టిసుపార్టివారు బ్రాహ్మణేతరుల మేలుకొరకు, పీపుల్సుపార్టివారు మేము ప్రజలందరి రక్షణకొరకు పాటుబడతా మని చెప్పుచున్నారుగదా! ఇదివొంత వరకు సత్యమో రూఢిచండి. ఒక్క విషయంలోనే దీనినిపరీక్షించవచ్చు. మన దేశంలో సామాన్యప్రజలచే పండించబడిన ప్రత్తితో మనదేశీయుడు తయారుచేసినగుడ్డను ధరించితే ఏపార్టీకుపకారము గుతుందోకాని కష్టజీవులకులాభదాయకమయిన ఖద్దరువాడరు సరేకదా కట్టినవాడిని చూచి సహించను గూడలేరు. ప్రజలందరికొరకు బ్రాహ్మణేతరుల కొరకు పాటుపడతామని చెప్పే యీ పార్టీలు మనదేశంలో పండి, వడికి, నేసిన ఖద్దరు కడితే సామాన్య ప్రజకుగాక బ్రాహ్మణేతరులకుగాక ఎవరికి లాభం? బాగాఆలోచిస్తే యకరా 1-కి రు 70 ల దాకా శిస్తుకూపేణా గుంజి రైతును రాత్రింబవళ్ళు ఏడిపిస్తూయుండే యీ జమీందార్లు ప్రజా సామాన్యానికిగాని అధికసంఖ్యాకులైన బ్రాహ్మణేతరులకుగాని ఏమిమేలుచేయురని రూఢిగా చెప్పవచ్చు. పిఠాపురంరాజాగారు బొబ్బిలి దొరగారు, రైతు రైతు అనిప్రలాపిస్తున్నారు. వీరిద్దరిస్వంతఎస్టేటులో దినగండం నూరేళ్ళాయుస్సుగా శిస్తు భారంచే కృశించి పోతున్న రైతులెందరో యున్నారు. వారి చేతులలోపనేకదా ఎందుకు వారి జమీందారీలలోని రైతులకు రక్షణకల్గించ గూడదో తెలియకున్నది. మాది న్యాయపక్షం. మాది ప్రజాపక్షం. మేమురైతుసమస్యలకు ప్రధాన్యతయిస్తాం అని కేకలేకాని, జస్టిసు పార్టీలో జస్టిసులేదు, పీపుల్సుపార్టీలో ప్రజలూలేరు. జీలకర్రలో కర్రాలేదు. నేతిబీరకాయలో నేయీలేదు. అని పంతులుగా రుపన్యసించారు. యింతలో జస్టీసు చీరాలబ్రాంచికార్య దర్శిగారు కాంగ్రెసువారు ఆక్రమించుకొన్న బోర్డులలో ముందున్నవారికంటె ఏమి ఘనకార్యములు చేసినారని ప్రశ్నించారు పంతులుగారీలా సమాధానమిచ్చారు. జిల్లాబోర్డులలో ఏపార్టివారున్నా ప్రజాసామాన్యానికి జరిగేమేలు యించుమించుగా ఒకటే. ఏపార్టివారు అధికారమునకు వస్తే వారికిఓట్లుయిచ్చినవూళ్ళలో రోడ్లు స్కూళ్లు, ఆసుపత్రులు పెట్టుతారు. కాంగ్రెసువారువస్తే కొన్నిప్రాంతములకు జస్టీసువారువస్తే కొన్ని ప్రాంతములకు పుపయోగంఉంటుంది. కాని జిల్లాబోర్డులలో కాంగ్రెసువారు ప్రవేశించారంటే శాసనసభలనేకోటలు ప్రాకటానికి జిల్లాబోర్డులు మునిసిపాలిటీలు నిచ్చెనలు వంటివిగా ఉపయోగించుటకే. జిల్లాబోర్డులలో కాంగ్రెసువారుంటే, ఆబలముచే ఆజిల్లాలోని శాసనసభా స్థానములన్నియు ఆక్రమించుకొనవచ్చును గనుక తామంతా ఓట్లుకాంగ్రెసునకుయిచ్చి, యితరులచే యిప్పించి దేశస్వాతంత్ర్య పోరాటమును బలపరుపవలయును.

లాహోరుదగ్గర పిడుగుపడి ఒకడు చచ్చెను. 15 మంది అపాయస్థితిలో నున్నారు.

అన్నారెడ్డిపాళెం శ్రీరామాశ్రమం.

రమణమహర్షి, రామయోగిగార్ల ఛాయాచిత్రముల బహిరంగపరచుట.

పైఆశ్రమములో ఈనెల 25 తేది విజయదశమినాడు బహిరంగసభజరిగెను. నాటిసభకు చుట్టుప్రక్కలగ్రామములనుండి కూడ ప్రముఖులగు స్త్రీపురుషులు పలువురువిచ్చేసిరి. ఆదిన్న మధ్యాహ్నం 3-4 గంటలనుండి ఉత్సాహాతిశయముతో సమావేశమయిరి. ఆశ్రమ ప్రాంగణమంతయును జనులతో క్రిక్కిరిసి మిక్కిలి రమణీయముగానుండెను. ఆసభలో ఒకవైపు ఆశ్రమ భక్తులచే చక్కగా నమర్చియున్న శ్రీమహర్షి యోగిగార్ల ఛాయా చిత్రములకు దాపున శ్రీరామయోగీంద్రులు తపచెట్టుక్రింద ఆసీనులైయుండిరి. అప్పుడప్పుడే క్రుంకిపోవుచున్న అస్తమయసూర్యభగవానుని రమ్యమనోహర తేజప్రభలు తపచెట్టుకొమ్మల సందులనుండి ప్రసరించుచుండగా ఆకాశమునుండి క్రిందికి రాలు (పతనగస్తములు) నక్షత్రములవలె ఆదివ్య స్వర్ణకాంతుల తునకలు తునకలుగా తెగి బ్రహ్మజ్ఞానతేజోమూర్తియగు యోగిగారి ఉజ్వలతమ శరీరముపైబడి చూపరులకు ఆనంద తన్మయులను గావించుచుండెను.

అంతట పైబహిరంగ మహోత్సవము జరుపుటకాహ్వానింపబడి వచ్చిన శ్రీగిద్దలూరి సాంబశివరావుగారు (బి. ఎ. బి. యల్.) వాటిని బహిరంగపరచుచు అతిక్లుప్తముగాను రసవంతముగాను శ్రీరమణమహర్షి, రామయోగీంద్రుల జీవితానుభవములనుగూర్చి నుడివిరి. అవల ఎ. సదాశివయ్యగారు (లోకలుఫండుయింజనీయరు)మహర్షిగారి దివ్యప్రభావమును, వారినిగూర్చి తమస్వానుభవమును తెలుపుచూ భగవానుని పరమప్రియశిష్యత్వ భాగ్యమునుపొంది తత్త్వైక్యతను సంపాదించిన శ్రీయోగిగారినిగూర్చి మిగుల ప్రశంసించుచు, వారియింతటి మహానీయులగుటకు వారిస్వప్రయత్నము అపారదృఢతమదీక్షాశక్తియేనని ఉపన్యసించిరి. తర్వాత జక్కా రమణారెడ్డిగారు సాధకులయొక్క ఆదర్శ ఆచరణములను గురించి దీర్ఘోపన్యాసము చదివిరి. సాణకాశేషారెడ్డిగారు మానవునికర్తవ్యమును, బ్రహ్మజిజ్ఞాసను గురించి యుక్తి యుక్తముగ అనేక ఉదాహరణములతోటి మాట్లాడిరి. అవల ఆశ్రమభక్తుల అభివందనములతో సభముగిసెను.

రాత్రి రాములవారి ఉత్సవమూర్తియైన బహిరంగపరుపబడిన మహర్షి యోగిగార్ల పటముల నమర్చి ఉత్సవము గావింపబడెను.

—ఒక విలేఖరి.

వస్వేరు రోడ్డు

వస్వేరుకోర్డుకు యిప్పుడు పుట్టగతులు కలిగినవి. షుమారు రు 6600 లు గ్రాంటు యిచ్చేటట్టు బోర్డువారు తీర్మానించినట్లు [illegible] నది అయితే ముందరిమాదిరిగా అవుగా [illegible] పూర్తి అవుతుందో సంకేతాస్పదంగావుంది. ఏలా జరుగుతుందో చూస్తాం.

— వస్వేరు గ్రామస్థుడు.

తగ్గింపు వెలలు.



రౌండ్ లీవర్ చేతిగడియారములు

మెకానిజం శ్రేష్టమైనది. గంటహెచ్చు తగ్గులేకయూపును. నికెల్ కేసు రు 3-4-0 బెల్టు రు 3-12-0, గోల్డన్ రు 4-4-0, రేడియం రు 4-8-0, రెక్టాంగ్యులర్ నికెల్ కేసు 5-8-0, గోల్డుప్లేటెడ్ 7-8-0, జేబుగడియారము రు 2 లు, "టైం కైపు" పీసు రు 1-12-0. పోస్టేజి ప్రత్యేకము. 8 సం॥ గ్యారంటీ.

కలకత్తా గడియారముల కంపెని

J. R

15/1 హరియమిత్తర్ వీధి.

కలకత్తా.

బత్తుల సుబ్బారావుగారూ!


తమ సమాధానాన్ని చూచి చాలాకాలమైంది యిన్నాళ్లనుంచి యితరపనులవల్ల తీరికలేక వ్రాయలేక పోయాను. మరోలా గనుకోకండి.

మీతో నా కెట్టిపరిచయం లేకపోయినా మీ వర్తమాన ప్రవర్తనమాత్రం నన్ను మీవిషయమై కొంత తెలుసుకొనిచ్చింది. మీ సమాధానం అర్థరహితంగా తోచింది. కులము కులమని పలుమారు పలువరించారు. మీకులమేదో నాకు తెలియదు. నేను కులతత్వవాదినీ గాదు ప్రతికులంలో మంచివాళ్లు చెడ్డవాళ్లు కూడా ఉంటారు. కులతత్వాలు పెంచి అమాయకపు రైతులను రెచ్చగొట్టి కాంగ్రెసు ప్రతిష్టకు భంగము తేవద్దని నా సలహా. ఇప్పటివరకు మీరు కాంగ్రెస్ తప్ప దేశానికి మేలుచేసేసంస్థ యింకొకటిలేదని ప్రచారంచేసారు. జస్టిస్ పార్టీని దూషిస్తూ చాలాచోట్ల ఉపన్యాసాలిచ్చారు. ఖద్దరు అమ్మకుండా కాని మిమ్ములచెప్పరాదా జస్టిస్ భూతపిశాచము ఆవరించిందో మీచెప్పడు దానికలలో పడ్డారో ఆనాడే మీ నడతలలో లోపం కలిగినది. జిల్లాబోర్డు వ్యవహారాలలో కాంగ్రెస్ సభ్యుల బోర్డువారి నిర్ణయము సరిగా లేకపోవచ్చు కొన్ని సరిగాఉన్నా మీకు నచ్చకపోవచ్చు అల్లాంటప్పుడు తమరు తటస్థభావం వహించడం ధర్మం లేక మీకు శక్తిఉంటే కాంగ్రెసును ఆక్రమించుకొని పైకమిటీవారి పెత్తనం లేదనిపించి మీరు సరిగా నిర్వర్తించడం ఉత్తమం. అంతేగాని ఎలక్షనుకోసం ఇల్లు విచ్చుపెట్టుకొన్నట్లేకాని సామర్థ్యము గల నాయకులుకూడా కాంగ్రెస్ను వ్యతిరేకించి ఏమీ చేయలేకపోయారు. లోపములులేని సంస్థలు ఏవియూ వుండవు. కాంగ్రెసులోనున్న లోపములను సవరించాలంటే కాంగ్రెసులో చేరి కాంగ్రెస్ నాక్రమించుకోవాలిగాని జస్టిస్ పార్టీలోచేరి కాంగ్రెస్ను వ్యతిరేకించడం భావ్యంకాదని నా అభిప్రాయము. మరోపర్యాయం కలుసుకొందాము.

—సంచారి.

మద్రాసునగరం కోటనిర్మాణం కౌంటరుముగించు 8 యేండ్లు పట్టినది, చెప్పబడెను.

రతిమాత్రలు



స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్చునవి యివియే?

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో గొప్ప యోగీశ్వరువద్ద గ్రహించి ముసలితనము లోకములో ఆనందకేయుటకు వీర్యపుష్టత్వము లేనివారికి తపన శక్తికలిగించుటకు సంతానప్రాప్తి లేని స్త్రీలకు పుత్రులపెట్టుటకు ప్రయత్నించి ఈమహారోగరాజము పెల్లడిచేయుట కవకాశము కలిగించినది. వీడిత వాడితపుడు, సదా విచారించిన లాభమున్నదా? గుణములేచో డబ్బు వాపసు. చేతము. అరగంటలో వీర్యము రాయికలెకే కరుంచ సం తోషము కలుగ జేయుటలో గర్వాన్వునిరావు. చూచెదరేని కాంచవారియొ.

డాక్టరు

ఎ. సాంబమూర్తి.

ఏలూరు.

60 మాత్రలు రు 2-0-0.

శాంపిలు 20 మాత్రలు రు 0-8-0.

నెల్లూరు మున్సిపల్ ఎలక్షన్.

(విమర్శకుడు)

పోలీ పీర్సాగువులు కాయుడుగారు కేవలం అఫీషియల్‌గావత్తించి తర్వాత జిల్లాలోవుండే 106 మంది టీచర్లలో 82 మందికి పన్నెన్నము, యిద్ద రికి డిక్‌మిస్, ఫుటిమందిపై చార్జ్‌ఫ్రేంచేయడము జరిగిందట. కమ్మ కొట్టొద్దు అని టీచర్లంటారు; కాలాలు తీసుకుంటున్నారేగాని పని చేయడం లేదని అధికారంటారు. ఏమనిజం?

* * *

వేదాడు గారికుంటట్టు ఓర్లలేక కప్పబడివ దీనిగడ్డ. వీనికిరాజులు వేటాడివారు. అరటిల్లా బోర్డు యుద్ధంలో పీరు గెల్చారు. రాజాగారిబల్ల తియ్యు కావాలసిన "కేసు పాటిదిబ్బ" క్యార వోరలాధం యింకా పూర్తిగా అనుకూలంకాలే. అందుకోసరమే పాపం యీ మాటు కూడ వారు బోర్డుకు రాతలచు హుంకే, కాంగ్రెస్‌వాళ్లు అగ్నిపునాస్తవ్యుడైన కా రాజమండిలిని పోటీ పెట్టకలచడం కప్పం టూరా కాదంటారా? ఒకవేళ పిచ్చిరెడ్డిగార్ని నిలబడం యిష్టంలేకపోతే అయిట్లోనే వుర్ని జస్టీసు అభ్యర్థిగా నిల్పడానికి కాంగ్రెసు చేసి అక్షేపణ? ఇదమాదట యిలా ఒకరిక్కరి గేలాభాన్ని ధంగపరచడం కాంగ్రెసుకు తగని పని ఖండితంగా తెల్పడమైంది.

* * *

మహారాజాగారి ద్వితీయ పుత్రులు వెంకట గిరి సీటుకు పోటీచేస్తారనీ దివాణంపాక్కారు సిద్ధాంతంకు పోటీచేస్తారన కింవదంతిగావుంది. మహారాజాగారు ఎక్కడ పోటీచేసేవీ రహస్యంగానూడ తెలియనీయక వుండదని స్టేటు ఉత్తర్వట. వల్లభ్యాయిగారూ జాగ్రత్త! కొలి గండ్లపిర్యాగారు జత్రక్. పొదిలిగారు హుషార్.

* * *

కాంగ్రెసు సివిక్ బోర్డువారు 9 తేదిదాకా పేర్లు ప్రకటించరట. దీన్నే టాంటిస్సంటూరు.

* * *

జస్టీసు కాయుడులు రాజా, రెడ్డిగారలు 2 తేది బలగాన్నంతా పిలిపించి జిల్లాకోర్టు ఎన్ని కల జాపితాల తయారు చేశారట. పోలింగు స్టేషన్లన్ని కాయమారు చెయ్యాలని బాలట్ బోర్డుల యిన్‌స్పెక్టరుతో త్రుంకు టెలిఫోన్‌లో మాట్లా డారని వదంతి వ్యాప్తిలో వుంది.

* * *

ఊర్లపాశెం వృత్తిపన్ను ఓటర్ల ఆప్పీర్లు బాలట్‌బోర్డు యిన్‌స్పెక్టరు అనుకున్నట్టే కా యుడుపక్షం చేశాడట. ఎదుట పక్షీయులు హై కోర్టులో 2 తేది చేరారు యించెక్షనుకు. 10 తేది వాయిదా చేశారట కోర్టువారు. కొండపల్లి పిర్యాదుమాదిరి యించెక్షన్ యిస్తారో లేదో అనాడు తెలుస్తుంది.

* * *

జేవతా వెంచమున్నయ్యాశెట్టిగారు కాయుడు పేటలో మిల్లాబోర్డుపబోటీ చేయడానికి యిట్లో కారు ఒప్పడంలేదనీ, యింట్లోవారికి చెప్పి వప్పిం చడానికి శ్రీవారని శెట్టిగారు కాయుడుపేటకు రమ్మనిచారనీ, అందుకోసరం 5 తేది సాయం త్రం 5 గంటలకు కుమారరాజా సాహెబులవారు కా యడుపేట వచ్చి రనీ, వీరిని పంతా కప్పి స్తారనీ; కుమార రాజాగార్ని మేళతాళాలతో ఎదుర్కో వటం మరవద్దని చాటుకబురు కాయిలా ఎన్ని కల ప్రస్తావన కాబట్టి రాజలాంచనాలు జరిపా రని కాయుడుపేటలో ప్రచారంగావుంది.

* * *

చట్టు ప్రక్కలనుండి అశేషజనుల సుఖ్యార్థ మై హుల్లంతా పిలిపించారు కాయుడుపేటకు. అయి దారేడెనిమిది మండికి పైన్నే వచ్చారు క్రైరుం వారివారి యిలా కానుండే పీట్లను బట్టి, పలుకు బడిని బట్టి, గౌరవ మర్యాదలు చేశాడ "దివాంజీలోటు కాయుడుపేట గాయగూడా జ్వరంతో ఉండినూడ వచ్చారు. వీరిమాటను ప్రజలెంత నమ్మకాళ్ళో, దొరవారునూడ అంతే నమ్మకాన అంతరంగికంగా.

* * *

పినబోలు వెంకటాద్రిమెరెడ్డిగారు వెల్లూరుంచే జిల్లాబోర్డుకు నామినేషన్ వేస్తారని కొత్తపాళి పు రేడియోవార్త.

* * *

కావలిలోని స్త్రీల ప్రత్యేక స్థానానికి గోవిం దన్న భార్య రామమ్మగార్ని జస్టీపర్యర్థిగా నిల పవారని కావలి బజారులో ప్రచార్. అమ్మో! తిల్లీ! రామమ్మగారూ! నీవుమాత్రం జస్టీసు అభ్యర్థిగా పోటీచేయ బోవు స్త్రీలోకమంతా తిలవంచుకుంటుంది. వీలుంటే కాంగ్రెసుకు సహాయపడు; లేదా దారితొలిగి రహీంమ. అంతే గాని అడ్డుకాక రాజమాతా!

* * *

కోమూరు రాధాకృష్ణారెడ్డి, కోమూరుగార్ని సంతపేటు, జస్టీసు రాజధిపవంలో బంధించి నందుకాట్ల పాలుచేయుమన్నారటనే కోమూరు బజార్లో. ఇది పంచెబాకే దుముద్దేశమేగాని కాగు బరిచే పంధాకాదని మధుపనం గుసగుసలు. పాపం

కోమూరు పాములు చచ్చినవారికని యేసు స్తారా? బ్రతికినవారికని యేసుస్తారా?

* * *

బుచ్చిరెడ్డిపాళెం ఫిర్కాకు ఉదాసీనచక్రవర్తి మేనకూరు బలరామిరెడ్డిగారు కాంగ్రెసువారి నిర్బంధాలపడలేక పరేషన్నాడట. డి. యం. కె. రెడ్డిమానుకొని ఒక్క పట్టాభిరామిరెడ్డిగారికి జస్టీసు బురకాలొడిగి పోటీ చేయిస్తారనీ, పట్టయ్య "ఊహూ కాకొద్దు ఉడుంబలీ" అని అంటున్నారని జస్టీసు గూడెంలో కీవదంతి కాని పట్టయ్య అంత అవివేకపని చేస్తాడా? నమ్మరాని మాట. అయినా చూద్దాంకదేగా?

* * *

రాగల శుద్దపంచమి శుక్రవారమున జస్టీసు మీటింగుకు రమ్మని రథంపంపితే వేమన అక్కడ కాయుడుగారికి, నేనెందుకు వారిచెద్దకు కావా లా? అర్థం చెప్పనక్కరలేదు! భేష్! వేటికి ఆత్మగౌరవం దక్కించుకొన్నావయ్యా కాయుడూ! కొంచెం లక్కాకుల వెంచయ్యకు గూడా ఉపదేశం చేస్తువు పిలిచి పిలవగానే పరిగెత్తొద్దని. బద్దుల్లో నదు ల్లో వారు మీమాటు తిరగాలెగాని మీరెందు కయ్యా! వారి దివాణాలచుట్టూ తిరుగుతారా?

* * *

ఒక ప్రక్క కాంగ్రెసాటము మెత్తైకుక్కలూ నే, మరొకప్రక్క సంతపేటు మనుషా చేర్‌మాద కూర్చుంటున్నడట అత్తిపట్టం గారు. వి. యు. మంగర మున్సయ్యగారందు తెంపందు సంతి పత్రాల సంతకాన్నిపెట్టం. మీరిద్దరు సంతి పత్రాలు రాస కుంటే పర్వాలేదుపంతా మామాటమీరే వదు స్తుంది కావాలా? వెంకటాద్రిమెరెడ్డిగారూ! తెల్లవారి బ్రతికేమొదుకు చెరుచుకోవాలా యిమాటు వీరు చాన్సులేకున్నా కాంగ్రెసుకు యిబ్బందిపెట్టరు. వాడుపట్టి రాకుండుల కేమిలాభం దూషణలు తీరెందుకే?

* * *

కందుకూరు ఎలక్షన్.

జస్టీసుపార్టీ అస్తమించింది.

దివి లింగయ్యే కాయుడుగారు కందుకూరు మునసబు, ఓసేటివారిపాళెం జమీందారు రావి రంపతి కాయుడుగారి కాతమరిరి; ఊర్లపాళెం కాయుడుగారికి తుడిభుజం. లింగయ్యకాయుడు గారు కొన్నికేల సంబర్సనాలుగా యూనియన్ బోర్డును ఆక్రమించుకొని మార్కండేయుడు యిశ్వరలింగాన్ని కానలించుకొని వదలసట్టుగా విడిపించకున్నాడు. ప్రజలలో ఒప్పుదం కలిగి, మందిరి, పందుపండింది. కాలంరాలేదు. యిశ్వర కటాక్షం కల్గలేదు యిన్నాళ్లు.

ఈ యెలక్షన్‌లో ధనవంతుడేగాక ధైర్య వంతుడుగూడ అయిన రంగనాక శెట్టిగారని కాయుడుని వీరబ్రహ్మేంద్ర శెట్టిగారు ప్రక టించారు. నలుగుర్ని కట్టగట్టుకొన్నాడు; వీరందూ మహామ్మదీయుల విశ్వపరచాడు. రండి! ప్రజా సేవ శేస్తాం, లైసు కాగుపరస్తామన్నాడు. ధన వంతుడు, ఆకనినక్షత్రం కాగుంది. దానికితోడు త్యాగి. ఆకనినమాట కెనుకేముంది? అందరు భాయి భాయి అనుకున్నారు. జస్టీసుపార్టీకి ము ర్దాబాద్ అని బైలుజేశారు. గడుములు కట్టారు. రంగంలో దూకారు శెట్టిగారి ప్రచారం ధర్మం, న్యాయం, సత్యంతో, కూడుకొన్నది. జస్టీసు కాయుడుగారి ప్రచారకాలో అధర్మం, అయుక్తం అసందర్భాలతో కూడుకొన్నది.

కాలం మారింది వ్యక్తుల అభిప్రాయాల గమనిం చే రోజులు గతించాయి. పక్షాలు, పార్టీలు, కార్య క్రమా లనే వివరణలు బైలుజేరాయి. ఈ ప్రబోధాన్నిచే కాంగ్రెసు ప్రజలకు కల్గించిన మహో పకారప్రసాదం. కాయుడుగారంటే యింత వరకు మహోపాడలు. అధికారి, బలవంతుల ప్రాప కంగల్లవాడు, ఊర్లపాశెం కాయుడంతటి మహా కాయకునికి మిత్రుడుఅలాంటప్పుడు నిరంతర మహాచిక్కుల్లో తనుల్కొన్న సామాన్య కుటుం బీకుడంతా తత్వకోగలరా?

ఈలాజరిగింది. యింతకాలం ఈకాటికి వ్యతిరేక మనేదిపాడగూపింది. గాలిమంళోనికిపోతే అంతా పాడైరుశే! ఏ మూలకుపో యిశా రంగనాక శెట్టి రంగనాక శెట్టి అనేపేరు మారుమోగి పోతున్నది. లాభంలేదనుకొన్నాడు కాయుడు చివరాస్త్రం ప్రయోగించాడు.

లింగయ్యకాయుడుగారి భార్యగారే తిరుపతి కాయుడుగారి సోదరి. ఆమె గొప్పవ్యక్తి. మంచి పరిపాలనాదక్షత. ధైర్య సాహసాలు పెట్టని సొమ్ములు. ఇంతకాలం సిటి కార్పొరేషన్ పరి పాలనంతా యీమెదే! యీమె ఆజ్ఞలేనిదే చీమైనా కదలదు. యీ మెగారి అజ్ఞంటే మేస్త్రీ సుబ్బయ్యకు సింహస్వప్నం. రాయారమ్మ గూడ అసాధ్యురాలేగాని పరిపాలనా దోషం కల్లామెగాని, తిమ్మినిబ్రహ్మ, బ్రహ్మను తిమ్మి జేయగల్ల పట్టుదల చలపాదితనం కల్లాకాంతి, యీ కర్తృత్వం! యీ ధైర్య సాహసాలకర్తృత్వం! యీ ధైర్య సాహసాలకర్తృత్వం! అవశ్యంగావుంది. కాని యింతవరకు కదపదాటుండానే అధికారం చేజారుంది. ఏ శేషు అవస్థలుడకే! చూపు గాని అస్త్రాలు కింజేసి కూర్చున్నారు.

ఇలా మూడిరి చక్రవర్తులున్నారా? ఎవ్వరిపక్షాన కాంగ్రెసుమీద లోపంమూడాలా? ఒకమాట గోవిందయ్యతో గుసగుసలు; పురోహితుల గోవిందయ్యతో రహస్య సంభాషణలు. ఇది కాదయ్యా పంతులూ!

నెల్లూరులో వరపాతము.

రాత్రి మొదలు నేటి సాయంత్రం 5 గంటలవరకును ఎడతెరిపిలేక ఒకటే వర్షముగనున్నది. కొద్దిగాలి కలదుగాని దీనిపలన నష్టమేమియు కలుగలేదు. సాయంత్రము వరకును 12 పదునులకు తక్కువలేకుండా వుండును. రంగనాయ కుల పేటలోని గొల్లవాలెం, కబాడి పాలెం, గోటూరువారి అగ్రహారం, మొదలగు పల్లపు ప్రదేశములన్నియు తటాకములాయెను. పంటపేట మొదలు రంగనాయకులపేట దేవాలయము రకు మోకాలులోతు. బానులోని వీధులు తటి మోకాలు వరకు నిండి. రోడ్లన్నియు కొట్టి పోయెను. గాలివాన మరలవచ్చునని అందరు భయపడుతున్నారు.

హారంగ లేఖలు.

1

వెంకటగిరి కుమారరాజాగారూ!

నెల్లూరుజిల్లాబోర్డు ఎన్నికలలో మా రైతు బిడ్డ ... ప్రక్కతి నారాయణరెడ్డిగారికి ఓటు ... కూడ అయితిరి. ప్రభుత్వమువారు గ్రామాభివృద్ధికై పంచాయతీబోర్డులను ... నెల్లూరుజిల్లాలో యిప్పటికి ... బోర్డులు ... కాని ... తాలూకాలో ... గ్రామమున ... స్థాపింపబడలేదు. యీ తాలూకాలో పంచాయతీ బోర్డులు స్థాపింపబడ వలెనని ... నిజమేనా? ... యీ తాలూకాలో ... పంచాయతీలు యేర్పాటు చేయించలేదు. ... స్థాపించబడిన బోర్డుకూడా ... యేర్పాటు ... స్థాపింపబడివుండ లేదా! తమరిని ... దేనికి? ... పంచాయతీలు స్థాపించుటకు తమరు కృషిచేయక పోవుటచే ... జిల్లాబోర్డును పోవుటకు ... రాజకీయములందు ... తమరు మరల యీనెల 28 తేదీ జరుగు ... జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీచేసెదరని తెలియుచున్నది. ఇది నిజమైనచో మా శ్రేయమును ... ఎటులఓట్లు ... మా ప్రతినిధిగా ... వారికే మా ఓట్లు ...

— వెంకటగిరి రైతు

2

గొల్లబొబ్బిలిరాజాగారూ!

... రైతు ... ప్రభుత్వమువారు ... జమీందారుల ... రైతులు ... పాటుపడుచున్నారని ... ప్రకటించిన ... జమీందారీ ... మార్గదర్శకులగుదురా?

— తమశ్రేయోభిలాషి.

3

శ్రీ శ్రీ శ్రీ పిఠాపురం మహారాజాగారికి!

...

కలకత్తా పోలీసువారి ఉత్తర్వులు.

కాంగ్రెసు అధ్యక్షుని రాకనుగురించి

ఈనెల 5 తేదీ అఖిలభారత కాంగ్రెసు ప్రెసిడెంటు జవహర్‌లాలుగారు కలకత్తాకు విచ్చేయు ... స్వాగతపు యేర్పాటులు ... జరుగుచుండెను ... పోలీసు కమీషనరుగారు క్రిందివుత్తర్వును ప్రకటించిరి.

కమీషనరు ఉత్తర్వు,

ముందుగా అధికారుల ఉత్తర్వును పొంద కుండ కొన్నిముఖ్య వీధులలో ఊరేగింపులను జరుపకూడదు, ప్రజలు గుమిగూడ కూడదు. చౌరంగిరోడ్డు లోను, గవర్నరు భవనమునకు సమీపమునున్న రోడ్లలోను, కలకత్తా మైదాన మునవున్న అక్టర్లోనీ మాన్యుమెంటుకు పశ్చిము రోడ్లలోను, మరికొన్ని రోడ్లలోను ఊరేగింపులను జరుపరాదు.

ఈ మైదానమునందే మహాసభ గావించి పౌరులును, ఇతర సంఘముల వారును సన్మాన పత్రికల సమర్పించుటకు యేర్పాటు చేయ బడియుండెను.

నూలారుపేట పంచాయతీ బోర్డు ఎన్నికలు

గతనెల 30 తేదీ జరిగిన నూలారుపేట పంచాయతీబోర్డు ఎన్నికలలో రాజాగారిపార్టీకి ... గలిగినది. ... రామన్నగారు దివాన్‌పేష్కారు ... అయినప్పటికీ ... 9 సీట్లలో ఒకటికూడా గెలిపించలేక పోయినారు ... రాజాగారిపార్టీ ... బోర్డులో ... నూలారుపేట ... ఎక్కువ ... పోలాటు ... దుకు 80 ... జిల్లా బోర్డు ... రాజాగారిపార్టీ ... దివాన్‌పేష్కారు ... గెలిపించిన ... రైతు ... (1) ... (2) ... (3) ... (4) ... (5) ... (6) ... (7) ... (8) ... (9) ...

ఒక విలేఖరి

...

— ఒక ...

నెల్లూరు

ఫ్రెండ్సు యూనియన్.

కాళిదాసు తే 8—11—36 ది.

పై సమితివారు 8 తేది సాయంత్రం 5-45 గంటలకు నెల్లూరు పురమందిరమున "కాళిదాసు" నాటకాన్ని ప్రదర్శించెదరట మనోహరంగా.

ఆకాశం కూలుతున్నా, సముద్రాలు యింకి పోయినా, మారారైళ్లా, ఆనమా రైళ్లా నాటకం నిలుపరని ఢంకా బజాయిస్తున్నారు.

—బాన్ హాలు.

ములుమూడి - తాటిపర్తిరోడ్డు.

సుమారు పది, పండ్రెండు సంవత్సరముల క్రిందట మా ములుమూడినుండి తాటిపర్తివరకు మట్టి రోడ్డును జిల్లాబోర్డువారు వేయించినారు. కాని యింతవరకు మంచిరోడ్డు చేయలేదు ... క్రింద గ్రామములలో యేచిన్న కాల్వకూడా ఒక అక్విడక్టు వుంటుందిగాని, నెల్లూరు చెర్వు సప్లయి ఛానలు కాల్వకు ఒక అక్విడక్టుకూడాలేదు ఇది చాలా అవసరము. గొల్ల కందుకూరు ... పురం, యల్లంటి, గ్రామములతో ముఖ్యముగా ... జీవనాధారము ... నెల్లూరుచెర్వు సప్లయి ఛానలు దాటిపోవలయును. నిరుటి సంవత్సరం గొల్ల కందుకూరువద్ద ... కట్టినారు. ఇప్పుడు మామూలుగా గొంతులోపు నీళ్లలో దాటి పోవ లసినట్లున్నది. 20 సం॥ క్రిందట ఒక బోటును కాలువదాటుటకు యివ్వబడెను. 4, 5 సం॥ లోటు ఆబోటు ... వేయబడినది. అక్విడక్టుకు జిల్లా కలెక్టరు గార్కి అర్జీ పెట్టుకొనగా మూడు వంతులు రైతులు భరించితే ఒక పాలు గవర్నమెంటువారు పెట్టుకొనుటకు ఆలోచించబడునని ఉత్తర్వు యిచ్చినారు. మా గ్రామములు నాన్ డెల్టా గ్రామములు. పది సం॥ల నుండి పంటలు సరిగాలేవు. మేము యెక్కడనుండి డబ్బు తెచ్చి యివ్వగలము ? పశువులకుకూడా గడ్డిలేక అల్లాడు చున్నాము. అధికారులు మా కష్టములు గమనించి కాల్వకు అక్విడక్టు కట్టించెదరని ప్రార్థించు చున్నాము

— ఒక రైతు.

కొండపల్లి ఫిర్కా నామినేషనులు నిలుపుట.

కృష్ణా జిల్లాబోర్డు కొండపల్లి ఫిర్కా వోటర్ల జాబితాయందు 460 మంది అనర్హులగువారిని చేర్చరను కారణముచే దానిని సవరింపవలెనని ఎన్నికల అధికారులకు ఉత్తర్వులు చేయవలెనని కోరుచు 4 తేది హైకోర్టులో పెటిషన్ దాఖలు కాబడ్డ, పెటిషన్ తీర్మానింపబడువరకు నామి నేషనులను నిలుపుమ ఉత్తర్వులు గావించబడెను.

ఋణపరిష్కార సంఘములు.

డిసంబరు నెలలోగా ప్రభుత్వమువారు ఋణ పరిష్కార సంఘముల స్థాపించెదరని తెలియు చున్నది. జిల్లాకు ఒకటి రెండు బోర్డులనుస్థాపించి ... అధ్యక్షులుగ ... యుండును.

... సర్వవ్యాపకలన ... కలుగునదియు, కావున ప్రతిదినమును మంచి విషయముల తలచుకొని ఏ కాంతమున సర్వవ్యాపకుని అధ్యయనింపవలెననియు స్వామి యోగానందగారు లండనులో ఉపన్య సించిరి.

సంగీత పాఠకులు సేవింపదగిన

గంధర్వ కిన్నర స్వరామృతం.

గానకళ సభివృద్ధికి దెబ్బతినుండి మందు అమృతతుల్యం, అతిశీతల్పతరువు, మృదుమధుర స్వరగాత్రసంధాయిని లాంగురగొంతుక కలవారి పాలిటి కల్పకమై అత్యాశ్చర్యముగు కోకిలస్వర మును గూర్చుటయందు దీనికిదియేసాటి. కేసేల, ఇది వాడిచూచి ధన్యులుగండు. గుణములేదని ఋజువుపరచిన డబ్బు వాపసుచేయబడును. 15 దినములకు సరిపడు డబ్బా 1-కి రు 1—8—0. (పోస్టేజి ప్రత్యేకం)

శ్రీ వాణి అండ్ కో, అల్లిపురం,

వాల్తేరు R. S.

శుద్ధ ఖద్దరు తగ్గింపుధరలు.

—[*]—

పుంజా.	వెడల్పు అంగుళములు.	x 1-కి ధర
20	54	0—8—6.
18	50	0—7—6.
15	45	0—7—6.
16	45	0—7—0.
	45	0—6—6.
14	45	0—6—0.
	36	0—5—0.
	27	0—4—0.

యింకా చీరలు పరిగ పంచలు వగయిరాలు కామాక్షి మెడికేటెడ్ పండ్లపొడిన్ని అమ్మ బడును. యీ పండ్లపొడి దంతవ్యాధులకు బ్రహ్మాస్త్రముగా పనిచేయును.

యనమండ్ర రామలింగయ్య.

శ్రీ కామాక్షీదేవి శుద్ధ ఖద్దరు వస్త్రాలయం,

ట్రంకురోడ్డు నెల్లూరు.

సుత్తుకూరు పంచాయతీ కోర్టులో

నె 97 రు ఆఫ్ 1936

యనమాల నారాయణరెడ్డి... వాది.

ముంగర సుబ్బయ్య ... ప్రతివాది

యీపూర్తు 1 ఎ. వెంకటపాలెం కాపురస్థుడు యనమాల నారాయణరెడ్డి, యీపు రు 2 బి. సుద్దాయవారిపాలెం కాపురస్థుడు ముంగర సుబ్బయ్యగారిపై రు 21-0-0 లకు హైకోర్టులో దావా దాఖలుచేసియున్నాడు. 16-11-36 తేదికి వాయిదా వేయబడియున్నది. నోటీసులు జారీకానందున ప్రతికాముఖమున ప్రకటించడమైనది. ప్రతివాది వుండు ఆక్షేపణలు సదరు తేదిన కోర్టుకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల అతని పరోక్షమున విచారించి, తీర్పుచెప్పబడును.

యనమాల నారాయణరెడ్డి, వాది.

శాసనసభలకు ఎన్నుకొనబడు సభ్యులు ఇటు గవర్నుమెంటు ప్రదేశములందలి ఓటరులచేతను అటు జమీందారీల యందలి ఓటరులచేతను ఎన్నుకొనబడుచున్నారు. జమీన్ రైతులకు ప్రత్యేక ప్రాతినిధ్యములేదు. కాని జమీందారులకు ప్రత్యేకముగ ప్రాతినిధ్యము కలదు. గవర్నుమెంటు ప్రదేశములలో జలాశయముల అభివృద్ధి రిపేరు విషయమునగాని, శిస్తు రెమిషన్ విషయములలోగాని, మరియే యితర సమస్యలనుగురించి గాని రైతుకు పౌకర్యము ప్రభుత్వమువలన కలుగ వలసినయెడల, వెంటనే ఆవిషయమునుగురించి శాసనసభలో చర్చించి, అవసర తీర్మానములను గావించి, ఆందోళన గావించెదరు. ఎక్కడైనను చెరువు తెగిపోయినచో ఇంజనీయరుగారు వెంటనే అక్కడ ప్రత్యక్షమై నిమిషాలమీదనే రిపేరు అయిపోతుంది.

1927 సం॥ గాలివానలో ఎన్నిచెరువులు తెగిపోలేదు. కలిగిరి రిజర్వాయరుకు కూడ గండి పడెను. కాని ఆగండి రిపేరుపని నిమిషాలమీద జరిగిపోయింది, ఎక్కడెక్కనా పంటలు పండకపోతే శిస్తురెమిషన్ అవసరమని, కాటకపనులు కల్పించాలని శాసనసభలో గోల పుట్టుతుంది. ప్రభుత్వమువారు కూడ క్రొత్త క్రొత్త జలాశయములు, ప్రాజెక్టులు నిర్మాణపనిని యెప్పుడు చేస్తూనే వుంటారు. వ్యవసాయాభివృద్ధిపని నిరంతరము జరుగుతూనే వుంటుంది. గత ఏబది సంవత్సరములనుండి వ్యవసాయానుకూలముగా నున్న భూమి 105 లక్షుల ఎకరములనుండి 800 లక్షుల ఎకరములవరకు అభివృద్ధి అయినది. ఇంకను ఆలోచనలోయుండు వివిధ స్కీములను ఆచరణలోనికి తెచ్చినయెడల యీ 800 లక్షుల యెకరములు 500 లక్షుల యెకరములవరకు అతిశయింప వచ్చును. ఒక విషయమని చెప్పనేల. అన్నివిషయములలోను సర్కారీ రైతువిషయంగురించి శాసనసభలు ప్రభుత్వంవారు ఆలోచిస్తూనే వుంటారు. గత 4 సం॥లుగా దేశమంతయు ఆవరించుకొనివున్న ఆర్థికమాంద్యమువలన సరియైన పంటలు లేకుండుటచేత రైతుస్థితి కష్టముగనున్నదని శిస్తు రెమిషన్ అవసరమని వాస్తూ కూస్తూ యున్నారు. యీ రెమిషన్ అవసరం గురించి శాసనసభల్లో తీర్మానాలు కూడా జరిగాయి.

కాని గవర్నుమెంటు ప్రదేశాలకు, జమీందారీ ప్రదేశాలను పోల్చిచూస్తే ఏనుక్కు దోమకు ఎంత భేదం వుంటుందో అంత స్వల్పభేదం మాత్రమే వుంటుంది. జమీందారులలో చెరువుల నిర్మాణం, రిపేర్లు, శిస్తులు విషయాలన్నీ జమీందారులకు సంబంధించినవే. ప్రభుత్వంవారికేం సంబంధంలేదు. ఎస్టేటుల్యాండాక్టు అని ఒకఆక్టు వుంది. కాటకంఅంతా దానిగుండా జరగాలసింతే. ఎక్కడెక్కనా చెరువుతెగితే శాసనసభకు సంబంధంలేదు. ఒకవూళ్లో పంటలు పండకుంటే జమీందారు దయతలచి ఒక దమ్మిడి తగ్గించాలసింతేగాని, శాసనసభలో దీనినిగురించి ప్రశ్నించడానికి లేదు. జమీందారీలలోని నదుల నీరంతా వృథాగా సముద్రంలో కలుస్తుంటే, ప్రభుత్వంవారు అలా చూస్తుండాలసింతేగాని, దమ్మిడి ఖర్చుపెట్టి క్రొత్తక్రొత్త డెల్టాలు కాలువలు యిరిగేషన్ పనులు వృద్ధిచేయడానికి వీలులేదు. అంతా జమీందారులు చేయాలసింతే. నేటి జమీందారు క్రొత్తక్రొత్త స్కీములు, జలాశయములు కాదుగదా, పాతవాటినయినను మంచిస్థితిలో పెట్టుకొనజాలకున్నారు. వెంకటగిరి ఎస్టేటులోని నదులు ఎన్ని నిరుపయోగం కావడంలేదు. యీ ఎస్టేటులోనుండు కాలంగినదికి పూర్వము ఎవ్వరో, ఎవరో ధర్మాత్ములు ఆనకట్ట కట్టించిరి. ఇప్పుడు ఆ ఆనకట్ట, దానిక్రింది కాలువల చెడి

జమీన్ రైతు శిస్తు రెమిషన్ దిన ఆవశ్యకత.

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘమువారి కర్తవ్యం.

ఒక రైతు.

పోయివున్నది. యీ కాలువను బాగుచేయించి శిథిలమైన చెర్వులు రిపేరుచేయించినచో కొడు కాలువలు యీ కాల్వక్రింద పండించవచ్చును. అందువలన రైతు కే కాక జమీందారుకుకూడ లాభమే కాని జమీందారు యీపనిని చేయలేకున్నారు. ప్రభుత్వమువారు దీనివిషయమై జోక్యం పుచ్చుకొనుటకు వీలులేదు. జమీన్ రైతుగ పుట్టుటయేమాడ, పూర్వజన్మమున చేసిన పాపఫలితము అని చెప్పిన ఆశ్చర్యమేవుండదు.

శిస్తు రెమిషన్

గత 4 సం॥లుగా ప్రభుత్వమువారు శిస్తురెమిషన్ యిచ్చుచున్నారు. కాని నేడు రాజకీయములందు పోటాపోటీ లేనుకొని పరుగెత్తుచున్న జమీందారులు ఈ రెమిషన్ విషయమై ఆలోచించుటలేదు. అథవా యిచ్చామన్న రైతులందరికి లాభముండదు. దీన్ని ఇవ్వడంలో ఎన్నో మరత్తులు, రైతులలో విధేయ అవిధేయ భేదాలు, ఎన్నికలలో ఎవరు ఓటిచ్చారు ఎవరు ఓటివ్వలేదనే ప్రశ్న యివన్నీ బయటికి వస్తాయి. కాని నేడు రైతు చేయవలసిన పని యేమిటంటే గవర్నుమెంటు ప్రదేశములోవలెనే తానుకూడా ఏలా రెమిషన్ పొందడం అనే విషయం ఆలోచించాలి. తగినంత ఆందోళన చేసి కార్యం సాధించాలి. అది ఎట్లాచెయ్యడం అనేది ప్రశ్న.

శిస్తురెమిషన్ దినము

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు రైతురక్షణ వారం అని ఒకటిపెట్టి ఒకటి జరుపుకున్నారు. సెప్టెంబరు 16 తేది అఖిలభారత రైతుదినంగా ఏర్పాటుచేయబడి ఆరోజున రైతులు సభలు చేసి ప్రభుత్వోద్యోగులను దర్శించి రైతుల అవసరాల గురించి తెలియపరచారు. అదేవిధంగా జమీన్ రైతుల విషయంలో శిస్తురెమిషన్ దినం ఒకటి జరుపుట ఆత్యవసరం. డిసెంబరు నెలలో ఒక తేది నిర్ణయించుకోవచ్చు. ఆ రోజున ప్రతి జమీన్ గ్రామంనుండి శిస్తురెమిషన్ అవసరమనే కోర్కెలను జమీందారులకు పంపుకోవాల. ప్రతి గ్రామంలో సభలు పెట్టి తీర్మానాలు గావించాలి. జమీందారుల భవనముల వద్దకు యాత్రలు సాగించాలి.

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘ కర్తవ్యము

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘంవారు యీ విషయమున తీవ్రముగు కృషి చెయ్యాలి. తీర్మానాల కాగితాలను అచ్చువేయించి ప్రతివూరికి పంపించి వువక్లెలు తయారు చేయించాలి. ప్రతిజిల్లా రైతుసంఘంకూడా యీ కర్తవ్యమును గురించి ఆలోచించాలి. యీ అర్జీలను జమీందారులకు పంపుకోవాలి. ఈవిధంగా రైతుకోటి అంతా పూనుకపెట్టితే జమీందారు శిస్తురెమిషన్ యివ్వక తప్పించుకోలేడు. ఇచ్చేది యివ్వంది అంతా రైతుచేతులలోనే వుంది. జమీందారు యివ్వకూడదనుకున్నా అతను తప్పనిసరిగా యిచ్చేట్టు చేసుకోగల శక్తి రైతుచేతులలో వుంది. ఆశక్తిని వుపయోగించుకోవాలి. నేడు శాసనసభలలో రాజకీయ అధికారాలకు ప్రాకులాడుచున్న జమీందారులకు తమ ఎస్టేటులలో రైతులున్నారని ఎన్నికలలోతప్ప మరెప్పుడును గమనమున్నటుల లేదు. ఎన్నికలప్పుడు ప్రత్యక్షమౌతారు. ఓటుకై పద్మవ్యూహాల పన్నుతారు. ఇట్టివారు రెమిషన్మాట తలపెట్టడం లేదంటే ప్రయోజనమేమి వీరిదృష్టి తమవైపు తిరిగేట్టు రైతు చేసుకోవాలి.

ధాతుబల.

—(•)—



డా. సి. ఏ. వి. చార్యు,
పలకపాడు, ఒంగోలుతాలూకా.

నరములకు మంచి బలమును కలిగించటానికీ వీర్యమును వృద్ధిచేసి మంచి తేజస్సును పటిమనిచ్చును. రక్తమును వృద్ధిపరచి మలబద్ధకమును అగ్నిమాంద్యము, కాళ్లుచేతులు మంటలు, నిసత్తువనుపోగొట్టి మెదడుకు బలంకలిగించి శరీరము చురుకుదనము నిచ్చును. విద్యార్థులపాలిటి కల్పవృక్షము. గర్భిణీ స్త్రీలకు సుఖప్రసూతిని ప్రసాదించును.

సర్టిఫికేటు

నేను తొమ్మిది సంవత్సరములనుండి గర్భకోశ సంబంధమయిన రోగముతో బాధపడుచుంటిని. యీగాని, ఆయుర్వేద, ఇంగ్లీషు వైద్యులు బాధను నివారించలేక పోయిరి. డాక్టర్ సి.ఏ.వి. చార్యగారి నాడిచికిత్స యొనర్చియిప్పుడు మంచి ఆరోగ్య స్థితిలో నున్నాను.

"స్త్రీ"

ఏజంట్లు
ఆర్యన్ ఫార్మసి,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఇండస్ట్రియల్ ఆగ్రిమెంటు, గవర్నుమెంటు ప్రయివేటు మెడికల్ షాప్ పహమర్ ఉపాధ్, గుంటూరు.

బొబ్బిలి వార్తలు

జమీన్ రైతు సంఘ సమావేశము

గతనెల 15 తేది రాత్రి 8 గంటలకు తెర్లాంలో జమీన్ రైతు సంఘ సమావేశం జరిగినది. సుమారు 500 మంది రైతులు విచ్చేసియుండిరి. కార్యనిర్వాహక సంఘ ఎన్నికలు జరిగెను.

నరసుపల్లి చాదరి నాయుడుగారు అధ్యక్షులుగను, నరసుపల్లి అప్పలస్వామి నాయుడుగారు ఉపాధ్యక్షులుగను, మరిగంటి భట్టారు నరసింహాచార్యులు, నరసుపల్లి శతన్నాయుడుగారలు కార్యదర్శులుగను, నగిరెడ్డి జగన్నాథనాయుడుగారు కోశాధ్యక్షులుగను మరికొందరు సభ్యులుగను ఎన్నుకొనబడిరి.

* * *

పై కార్యనిర్వాహక సంఘ సభ్యులు శ్రీమతి మ. భ. వెంకటరమణమ్మగారు చింతల అప్పానాయుడు, మ. భ. నరసింహాచార్యులుగార్లు జిల్లా రైతుసంఘ సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

* * *

16 తేది రాత్రి కార్యనిర్వాహకవర్గ సభ్యులు 25 గురు సమావేశమై సదరు సభవారు సంస్థానంవారికి తెర్లాం గ్రామ రైతులు బాకీయున్న తాచా డిక్రీల తాలూకు మొత్తమును ఒక నెలరోజుల లోగా వసూలు చేసుకొనుటకు తీర్మానించిరి.

* * *

రైతు సంఘప్రచారము బొబ్బిలి తాలూకాలో చాలసందున అందువిషయమై తగు ఏర్పాటులు జరుగుచున్నవి.

* * ♦

బొబ్బిలి ఎస్టేటువారు చేయుచున్న ప్రచారము చాల తీవ్రరూపము దాల్చుచున్నది. ఎన్నికల సమయము సమీపించినకొలది బొబ్బిలివారి నీడచూచి వారే భయపడుచున్నారు.

—స్వ. విలేఖరి.

ఎన్నికలలో లంచమిచ్చినవారిని అరెస్టు చేయుట.

ఎన్నికలలో లంచమిచ్చెనని అనుమానించినవారిని వారంటు అవసరము లేకుండానే అరెస్టు చేయు అధికారము పోలీసు ఉద్యోగులకొసంగు చిత్తునట్టమును మధ్యరాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబడును.

పెండ్లి పున్నాలు నిషేధించుట

మద్రాసు నుండి విశాలాక్షి అమ్మాళ్ అను 15 సంవత్సరముల యువతి పచ్చని పువ్వులను తినుటచే అది విషము గలదై హాస్పిటలులో చేర్చబడెను.

బొబ్బిలి రాజాగారి ఉపన్యాసము.

మద్రాసు మెయిలు పత్రిక తూర్పారబట్టుట

ఇనాములబిల్లు కేవలము కమ్యూనిష్టు సిద్ధాంతములపై నాధారపడినది

రాజాగారి వచనములు ముందుచూపు చూడక వెన్ను చూచుచున్నవి.

(ప్రధాన మంత్రిపుంగవులగు గౌ॥ బొబ్బిలిరాజాగారు గతనెల 22 తేదీన విశాఖపట్నం జిల్లా మరడాము గ్రామమున యిచ్చిన వుపన్యాసమును మద్రాసు మెయిలు పత్రిక విమర్శించుచు వ్రాసిన సంపాదకీయమునందలి భాగములు.)

కాంగ్రెసు అధ్యక్షుని సాంఘిక, సామ్య సిద్ధాంతముల నొకవంక నిందించుచు, మరియొకవంక ఇనాంబిల్లు వలన ప్రజల కత్యంత సేవ జస్టిసు పార్టీ చేయగలిగినదని బొబ్బిలిరాజాగారు చెప్పుకొనుట పరస్పర విరుద్ధముని తోచుచున్నది. కేవల కమ్యూనిష్టు సిద్ధాంతములపై నాధారపడినది ఇనాముల్నబిల్లు. ప్రతిఫలము లేనిదే ఒకరి ఆస్తిని మరియొకరికి యిప్పించుట ఈ యినాం ప్రతిఫలము ఇప్పించుటకు యేర్పరచిన విధానము కేవల హాస్యపాత్రమయినదేగాని, వాస్తవముగ రైతు ప్రతిఫలము ఇప్పించునది కాదు. ఇది కాకలేని బుద్ధిపూర్వకముగా యేర్పరచిన పద్ధతి. ర౦ లక్షల మందికి ఈ చట్టము ఉపకార మొనరించినదని కలుగుట కమ్యూనిష్టుల ప్రగల్భ వచనములతో తులతూగుచున్నది ఈ బిల్లువలన 10 లక్షల మందికి క్రొత్తగా వోట్లు వచ్చినవి అని చెప్పుటకు ఆధారములు కన్పించవు. ఈవిషయమై ప్రభుత్వము వారిని సభలో ప్రశ్నించినపుడెల్ల తమకు సంబంధించినది లేదని బహుళ చెప్పచుండిరి కాబట్టి యీ మాటలు ఉత్తఎన్నికల ప్రచారపు మాటలుగా తోచి సేయ రిగిచున్నవి. ఈమాటలు వీరితో పోటీచేయువారు చెప్పెడి ఉత్తరకుమార ప్రజ్ఞలను మించియున్నవి.

ధర్మబద్ధులగు పార్టీ ఉద్రేకపు వాక్యములను ఉపయోగింపరాదు. కష్టమైనను సత్యమునే చెప్పి సత్యమార్గమునే అవలంబించుట శ్రేయస్కరము.

అదృష్టవశాత్తు జస్టిసు పార్టివారికి ప్రజల సానుభూతి ఇనాముల బిల్లుపై నాధారపడలేదు. కొంతకాలము జస్టిసు పార్టివారొక కులముపై యాధిపత్యమునకై విజృంభించుటయు ఈ బిల్లు జరుగుచున్నది ఒక లక్ష్యముపై నాపిరి. ఇన్ని సంవత్సరములుగా జస్టిసు పార్టి ప్రజలకు చేసిన సేవకంతటికిని యీ యినాం బిల్లు కిరీటము గాదు. ఒకకులము విపరీత ప్రాబల్యము వదలి యుండుట చేత ఆప్రాబల్యమును పరుపరచుటకై పుట్టినది జస్టిసు పార్టీ.

జన్మవలన వెట్టిచాకిరీ వ్యాప్తిగా ప్రజలలో నుండి దానిని మాత్రము నిర్మూలించెనని బొబ్బిలి రాజావారు చెప్పినది బాగుగనేయున్నది ఉద్యోగము లిచ్చు నప్పుడు, తామి సేవన్ని చేయునపుడును యీ సూత్రమును పాటించుచుండలేదు

ఎద్దుబండ్లమీద టోలుగేటు సుంకములు తీసివేయుంచితిమి అందువలన జస్టిసు పార్టీకి పోటి వ్యాపారులు అనుట వర్ణనీయమే కదా. సుంకములో ఏ కొంతభాగము దావులతో తగ్గించకున్నను, రోడ్లు పాడయిపోవుచుండుట వ్యవసాయకులు ఇంగ్లాండులలకు కష్టములకు నిజమైన లాభము కలుగుచున్నదా? నష్టమేనా? అను సందియము కలుగును. రోడ్లు చెడిపోయినందున ఎడ్లకు మరింత కష్టము బండ్లు త్వరలో చెడిపోవును కాబట్టి దీనిని పైన వేసికొని ప్రచారము చేయుటలో లాభముండదు.

విద్యావిధానమును, వైద్యసహాయమును ఇట్లే జస్టిసు పార్టీవారు తమదేయని చెప్పుకొనుటలో గొప్పలేదు. పూర్వమెప్పుడో నిర్ణయించుకొన్న విధానమే నేటికిని అమలు జరుగుచున్నది. పూర్వ విధానముకంటె గొప్పదని యొక్కరును ఒప్పుకొనెడి విషయము కాదు.

ఇదిబాగులేదు, అదిసరిలేదు, అనిచెప్పువారి కందరకిని, ద్రవ్యములేదు మేమేమి చేయగలము, అనిజస్టిసునాయకులు జవాబులు చెప్పెదరు. ఈ యుత్తరము కూడ సమంజసము కాదు. ఒక విధానముయొక్క లోటుపాటులను విమర్శించి పరిశీలించుటకు కష్టకాలమేయుక్తసమయము. అట్టితరుణముల యందు పాత పద్ధతులనుచక్క దిద్దుకొని క్రొత్తపద్ధతులను యేర్పాటు చేసికొనవలెను ఈ పార్టివారు ఇప్పటి క్లిష్ట పరిస్థితులను ఇందుకై వినియోగించినట్లు ఎట్టిప్రమాణము కనుపించదు.

కాని జస్టిసుపార్టీని గౌరవించుటకు ప్రబల కారణమొకటియున్నది. ఏమిటవచ్చినసరే, అనుభవసిద్ధములగు నెట్టసమ్మతమార్గములనే శ్రోకట్లలయున నెడి శీర్షికనుమ, విప్లవ పద్ధతులను కలోము అనెడికిర్రప్రతిజ్ఞయు ఈ పార్టీ వారికి గౌరవదాయకములు కాంగ్రెసు జస్టిసుపార్టీ యీ పద్ధతిననుసరించిరాగా అన్నట్టున్నది. బొబ్బిలిరాజాగారి ఉపన్యాసమే వెల్లడి. అట్టి ఉద్దేశము వారికి కలదని మేము చెప్పము. కానిస్థలకాలముల విధానమును అరికట్టుటకు సంస్కరణలలోని రక్షణలెంత అవసరమో వివరించు సందర్భమున వారుపయోగించిన పదములు ఇట్టిధ్వన్యర్థమిచ్చుచున్నవి.

మొత్తముమీద రాజావారి వచనములు ముందు చూపుచూడక వెన్నుచూచుచున్నవి.

రేపుఫిబ్రవరినెలలో ఎన్నికలు జరుగుచున్నప్పుడు ఓట్లిచ్చువారు తెలిసికొనగోరునది, జస్టిసు పార్టీ వారు యింతవరకు ఏమిచేసిరని కాదు. ఇకఏమి చేయుదురు అనియే!

ఫ్యాక్టరీసుల ఇన్నిరోడ్లు మేము వేసితిమి అన్నిరోడ్లు మరమ్మతు, అని చెప్పుటవలన లాభమా? లోపములవలన కలిగినఫలములా? అనిఅడుగరా ఓటర్లు! సరియైన సమాధానము తేనిచో వీరిపై నెగ్గుకోలుగుటయెట్లు.

చెన్నరాష్ట్రమందు గ్రామోజ్జీవనము

ఇండియా ప్రభుత్వపుగ్రాంటులో 1936 జూను ఆఖరువరకు జరిగినపనులు.

ఇండియా ప్రభుత్వముయొక్క యీ క్రింది ప్రకటన ప్రచురణార్థము పంపబడినది.

గ్రామోద్ధరణ కార్యములకొరకు ఇండియా ప్రభుత్వముయొక్క కోటిరూప్యముల గ్రాంటు నుండి మద్రాసురాష్ట్రము పొందిన 14 లక్షల మొత్తములో గతజూను నెలాఖరువరకు జరిగిన పనులగూర్చి రిపోర్టులు చేరినవి. ఈ మొత్తము నుండి యీ క్రిందిఖర్చులు ప్రత్యేకింపబడెను.

గ్రామరహదారులు	రూ 4½	లక్షలు
గ్రామ నీటిసప్లయి	,, 5½	,,
గ్రామపారిశుద్ధ్యము, ఆరోగ్యము	,, 3	,,
మలేరియా నివారణము	,, ½	,,
కలెక్టర్ల యిష్టముపైని ఖర్చులు	,, ½	,,
మొత్తం	రూ 14	లక్షలు.

కాని మాలిన ఒరిస్సారాష్ట్రము ఏర్పడి మదరాసు రాష్ట్రములో కొంతభాగము ఒరిస్సాలోనికి పోయినందున, అట్లు వీడిపోయిన భాగమందు ఖర్చులనిమిత్తము యీ గ్రాంటునుండి కొంత భాగము నిచ్చివేయవలసివచ్చెను. ఒరిస్సాలోనికి పోయిన ప్రాంతములందు ఖర్చులనిమిత్తము మిగిల్చి వేయబడిన రూ 27,000 మొత్తములో రూ 2½ వేలు గ్రామ రహదారులకును, రూ 1½ వేలు కలెక్టర్ల యిష్టముపైని ఖర్చులకును, రూ 23 వేలు గ్రామ నీటిసప్లయి అభివృద్ధికొరకును, ప్రత్యేకింపబడెను.

ప్రారంభదశలో యీ అభివృద్ధిపనుల విషయమున వేరు వేరు ప్రాంతములయొక్క అవసరములను తెలిసికొనవలసియుండుటచేత నిధిని మొత్తము ఖర్చుచేయుటకు వీలులేకుండెను

ఇంతవరకును చేరిన రిపోర్టులనుబట్టి గతజూను నెలాఖరువరకు ఖర్చులు సుమారు రూ 4½ లక్షల మొత్తమయ్యెను. ఇందులో రూ 2½ లక్షలు గ్రామ రహదారులకును, రూ ½ లక్ష గ్రామ నీటిసప్లయి అభివృద్ధికి, రూ ¼ లక్ష గ్రామ పారిశుద్ధ్యమునకును, రూ 31 వేలు మలేరియా నివారణమునకును, రూ 88 వేలు కలెక్టర్ల యిష్టముపైని ఖర్చులకును, వినియోగింపబడెను.

కలెక్టర్ల యిష్టముపైని ఖర్చుపెట్టబడిన మొత్తములు చాలవరకు మంచినీటిబావులు త్రవ్వుటకును మరామ్మతు చేయుటకును, పశువులదొడ్లను బాగుపరచుటకును, చిన్నరోడ్లు వంతెనలు నిర్మించుటకును, శ్మశానభూములకును వినియోగింపబడెను.

జస్టిసు పార్టీవారు చెప్పుకొనునట్టుగాని మనకేకాలమని ఉపన్యసించుటకు వీలులేదు. ఈపార్టీ విజయమునకొరకు గొప్ప ఆటంకమున్నది. ఇన్ని సంవత్సరములు వీరుఅధికార పదవులలోనుండియున్నందున ప్రజలకు మరియొకరి కతి కావలిచ్చిచూతము అనియెట్లుండునో అనెడి ఉత్సాహజనము అదియే జస్టిసుపార్టివారి విజయమునకుగల దుర్గట ఆటంకము,

రాపూరులో

ఆంజనేయ ఉపాసనా ప్రభావం.

ప్రశ్నలు చెప్పడం-ఖర్మలు తొలిగించడం.

ప్రతిరోజు వుదయం 9 గం॥ మొదలు 12 గంటలవరకు ధ్యానంలో ఉన్నప్పుడు వచ్చినవారికి స్వామివారి ఉపాసనా ప్రభావం వల్ల ప్రశ్నలు చెప్పబడును. వారి వారి దుష్టకర్మలు తొలగించబడును.

—కలవకొండ శేషయ్య.

వైద్యరత్న పండిత డీ. గోపాలచార్యులవారి

జీవామృతము

ఆరోగ్యప్రదాయిని దీనిని వాడుటవల్ల

బలహీనశరీరములకు బలమును దుర్బలవీర్యులకు పటుత్వమును, నిద్రాహీనులకు సుఖనిద్రయు, నరముల ప్రోగుకు కందపుష్టియు, మందకొడిగ నుండువారికి ఉల్లాసమును జీర్ణశక్తిలేనివారికి జఠరదీప్తియు, రక్తహీనులకు క్రొత్తఎర్రటి రక్తమును, జ్ఞాపకశక్తియు, పాలిపోయిన వారికి తేజస్సును, మొదలగు అసంఖ్యాకములైన సుగుణము లెన్నియో కలుగును. స్త్రీ పురుష బాల వయోభేదములేక ఎల్లకాలములందును సేవింపదగిన దివ్యమైన టానిక్కు. దుకాణములలో ఎల్లప్రదేశములందును దొరుకును.



ఆయుర్వేదాశ్రమము,

151, గోవిందప్పనాయకవీధి, తపాలా పెట్టి 381, మద్రాసు.

గ్రంథవిమర్శనము.

శ్రీ దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారి యాంధ్ర లక్ష్మీ శృంగారరసమను మంజరి విమర్శనము:—

గ్రంథకర్త విద్వాన్ ఓరుగంటి వేంకటేశ్వర శర్మ, దర్శనశాస్త్రి, హిందీపండితుడు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్కళాశాల, వాల్తేరు.

వెల అ 4 లు.

బ్రహ్మశ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు చిరకాలమునుండి ఈపురవాస్తవ్యులకును అన్యులకును తాము చేసిన పరమహంస పరిపూర్ణానంద సాధ్యశ్రీ లక్ష్మీశృంగార రసమను మంజరీవ్యాఖ్యానము లేక ఎఱుకపఱచియున్నారు. వారి ఆయా వాదమున కీ గ్రంథము విమర్శ. విమర్శకులను ఆబాల్యము ఈపురియందే యుండి ప్రతిభాశాలియగు విద్యార్థియని చేసికొని యున్నారు. వివిధశాస్త్రములను కాశీయందు నేర్చినవారనియు వినికిడి. ముఖ్యముగ వారి కభిమానవిషయము దర్శనశాస్త్రము. వారిపట్టణము తెలియుంజేయుచున్నది.

ఈవిమర్శనము అనువాదక విమర్శకుల పాండిత్యమున కద్దముగనే యున్నది. శర్మగారి యనువాదమునట్లు శాస్త్రిగారు చెప్పు లోపములు (1) శాక్త సంప్రదాయము విస్మరింపబడినది. (2) రసోచిత పదజాలము వదలివేయబడినది. (3) అన్వయము వదరమిచే మూలాభిప్రాయమునకు భిన్నమైన అర్థము స్ఫురించినది, అవి వీనికి శర్మగారు బదులు చెప్పుదురని యిదివరకే ప్రకటించియున్నారు.

విమర్శా సూత్రములలోనే భిన్నమతముగల వీరి యీవాద వైఖరి యుండునో గాని వ్యక్తి విద్వేషములకు నిందాలాపములకు ఎడ మీయక వీరికి విమర్శనలు సాగి విషయము లోపలకు ఎఱుకపడుచేసి సంతోషము ఈవిమర్శయందును వ్యక్తిద్వేషము అల్పాల్పమనియు విషయ విపులీకరణము ప్రధానమనియు తోచుచున్నది.

వీరి యీవాదము పూర్వకాల పండిత సంప్రదాయము గుణముగ సాగి నెల్లూరునకు పండితలోకమున గల ప్రతిష్ఠ యినుమడించునుగాక అని మాకోర్కి.

జాబులు.

జమీన్‌రైతు పత్రికాధిగారికి - నెల్లూరు.

అయ్యా:—

గత 30 తేది జమీన్ రైతులో "ఆధునిక రామాయణము" అను శీర్షిక క్రింద ఒక రుసుస్తుడు వ్రాసిన విషయములలో ఒకటే రావు పరోక్షరావు సంబంధంలేదు. ఇట్టి వ్రాతలబట్టివారు కాంగ్రెసు ఆశించదగునా? తద్విమర్శకులా? భోదపడుటలేదు.

3-వ పేరాలో గా॥ వె॥ రామచంద్రారెడ్డిగారి మూలమున శ్రీ॥ శ్రీ॥ మునిసామి నాయుడుగారి కుటుంబ నిమిత్తమై వకాలతుచుందు పందు విషయమైన్ని, రాగల శాసనసభా యెలక్షనులకును, శ్రీ యూత మునికన్నయ్యగారి అభ్యర్థిత్వము వకును ముడిపెట్టింది వ్యాఖ్యానం చేయడం సరిగాదు. అనందుకున్న యీయెలక్షనులకు సంబంధంలేదు.

కాంగ్రెసు మహాసంస్థయేనని ప్రతిభారతీయునకెంత గౌరవాభిమానములున్నను రాబున్న నూతన శాసనమున కీత్యా యేర్పడనున్న శాసనసభల విధ్వంసముచేసి మేలు సంపాదించగలమని కాంగ్రెసుచేయు ప్రతిజ్ఞలయందు యేలాటి నమ్మకము లేనట్టి ప్రముఖులతో మునికన్నయ్య గారొకరు. గనుక వీరు యెప్పటివలెనే రైతు భాంధవుడుగ తినర్తి-పుత్తూరు సీటుకు అభ్యర్థిగ ప్రచారం చేయుచున్నారు. ఈ యేరియాలోనివార్లలో వీరి సేవను మరవజాలినంత కృతఘ్నులులేరు.

దివంగత నాయుడుగారి కుటుంబమంతు విషయముగ తెలిసియు తెలియనట్టి చిత్రగుప్తుకుబంటి విమర్శకులు యికనైనా గా॥ వె. రా. రెడ్డి గారిని సంభోదించుట మానుట మంచిది. రాజకీయనాయకుల కుటుంబములకై నిస్వార్థంబున నిధులు సమకూర్చడం యీలోకములోని విధియే ప్రథమమని తోచెడిని. అట్టితెరి యెవరుగాని యిట్టి యనూహ్యత ప్రశ్నములను విమర్శించుట మంచిది.

గుండారెడ్డి రంగయ్యారెడ్డి,
దామరమాకం.

అమెరికా అధ్యక్షుని ఎన్నికయందు రూజువెల్టుగారికి అధికవోట్లు వచ్చినవి.

నమ్మకమైన నగల వర్తకుల

గుండాల వెంకటసుబ్బారెడ్డిగా.

చిన్నబజారు, నెల్లూరు.







బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును.

విలువగల కెంపులతో నగలు తయారు చేసి యివ్వబడును.



పార్లమెంటు ఇండియా ఉత్తర్వులు.

గవర్నరుల జీతభత్యపు వివరములు.

పార్లమెంటు ఎదుటనుంచిన ఇండియా ఉత్తర్వులు 3 వ తేది ప్రకటింపబడెను. అందులో క్రిందివిషయములు కలవు.

1937 సం॥ అక్టోబరు 1-వ తేదీన ఫెడరల్ కోర్టు స్థాపితమగును. ప్రధాన న్యాయమూర్తికి, ఉద్యోగమునందున్న కాలమున నెలకు రు 7000 లు. ఇతర న్యాయమూర్తులకు ఒక్కొక్కరికి 5500 జీతము. వీరు రిటైరు అగుటకు పూర్వమే మరణించుట సంభవించిన వారికుటుంబ పోషణార్థము కొంతధనము నిచ్చుటకు కూడా ఏర్పాట్లుచేయబడినవి.

గవర్నరుల అలవెన్సులలో మాత్రము కొంత మార్పులు చేయబడినవి. ఇంతకు పూర్వము వివిధమొత్తముల క్రింద గవర్నరులు అలవెన్సులను తీసుకొనుచుండిరి ఇకముందు ఖర్చులకు అవసరమగు మొత్తమునంతను కేంద్రీకరించి శాసనసభా మోదము లేకయే తీసుకొనునట్లు యేర్పాటు చేయబడెను.

ఫెడరల్ రైల్వే అధికారము అమలులోనికి వచ్చువరకును, రాబోవు ఏప్రెల్ నుండి ప్రత్యేక శాఖను ఏర్పాటుచేయుదురు. దీనికి గుర్తింపు రాజ్యకార్యదర్శి యేర్పాటుచేయును. శాఖ అంతయువారి క్రిందనే వుండును.

భారత వాసి కొరకు ప్లాగ్ ఆఫీసరు, తదితర ఉద్యోగులను కూడా చక్రవర్తియే నియమించును.

మద్రాసు గవర్నరు అలవెన్సు.

మద్రాసు గవర్నరుకు సెలవు పెన్షను నెలకు రు 4000 గవర్నరుగా ఆయన కుటుంబమువారుగాని ఉపయోగించు వస్తువుల మీదగాని ధరించు... లమీదగాని తినుపదార్థముల మీదగాని కస్టమ్సుపన్ను లుండవు. గవర్నరు ... నము చెడిపోయిన వస్తువులను పున... రించుటకు రు 1400,00 గవర్నరు ఖ... లకు రు 18,000 లు. సైనిక కార్య... కి వారి కుటుంబములకు రు 1,12,000 బాండుకు రు 43,000. అంగరక్షకు... రు 1,26,6000, సర్జను ఆయనసిబ్బం... 33000, పర్యటనకు రు 1,13000 ... మోటారుకార్లను సరిగానుంచుకొన... తో సహా సాదరుఖర్చుకు రు 92,0... యిండ్లు చెడకుండా నుంచుట... రు 21,500 లు, యారవు ఖండన... నివసించుచుండుచో ప్రయాణపు ఖర్చు... 2 వేల పౌనులు యేర్పాటుచేయబడె...

రెడ్డిగారూ! ఏదీబడి?

ఉదయగిరి తాలూకా గంగులచ... చెరువుపల్లె, ఓట్ల బేరాల్నాడు 15 రో... ల్లో బడిన్నీ, విధ్యార్థి కార్మిన్నీ, పంపక... నన్నారట కారులో. బడిపెట్టడా... ఒక యిల్లు కాళీచేసి తలుపులు తె... పెట్టమన్నాడట. ఏయూళటప్పుడు వస్తు... డో బడని పౌరులు రాత్రికగులు తలు... తెరిచే పెట్టున్నారట రెండునెల్లయిన... యింతవరకు అంతూ లేదు. పంతూ లే... బోర్డువిథఆస్తామని ఊరించినట్లు కాబో... యిదేనాడా? రెడ్డి యీ ఆవద మొక్కు... లోనా యీ ఎన్నికల సముద్రాన్ని త... చేదికి వహీ! వహీ!! వహీ!!!

—ఆగాగు...

దిబాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటి, లిమిటెడు.

సం॥ 1871 లో స్థాపితము.

అతి పురాతనమైనది భద్రతమైనది.
సరసమైన చందాలు, అధికమైన లాభములు.
గత వర్షపు బోనసులు.

సంవత్సరమునకు రు 1,000 లకు } జీవిత భీమాపై రు 26. ఎండోమెంటుపై రు 21.

పూర్తి వివరములకు

శ్రీ గిరిరాజు వెంకటకృష్ణయ్య, ఏజెంటు ముత్తుకూరు, నెల్లూరుజిల్లా.

Nellore Address

పల్లెకొండ బలరామయ్య, పాతవీధి, ట్రంకు రోడ్డు నెల్లూరు.

జమీ ర్యతు
శుక్రవారము
6—11—36.

తుపాను సంక్షోభం.

గత వారమున గుంటూరు, కృష్ణా, పశ్చిమ తూర్పు గోదావరి మండలములలో తుపాను పీచి ఘోరమగు నష్టము కల్గించెను. ఈ సంక్షోభంలో ముఖ్యంగా బాపట్ల ఒంగోలు తాలూకాలు బాదరు కేపల్లె ప్రాంతములందు అమిత నష్టము కల్గినటుల తెలియుచున్నది. చీరాల, బాపట్ల వార్తలు భీతి గొల్పుచున్నది. పూరిండ్లన్నియు నేల మట్టమాయెను. పెంకుటిండ్లమీది కప్పులన్నియు ఎగిరి పోయెను. నష్టముకలుగని భవనమే లేదు. చెట్లన్నియు వ్రేళ్లతోసహా పెకలింపబడెను. పైరులు గ్రామములు జలమయమాయెను. ఇండ్లలోని భోజనపదార్థములు చెడిపోయెను. వేలకొలది పశువులు మరణించెను. ఫ్యాక్టరీలకు నష్టముకలిగెను. సరకులు చెడిపోయెను. వరిపంటలకు మెట్టపంటలకు నష్టము. పొగాకు మిరపకాయలనాట్లుఅన్నియు గుంటూరు ప్రాంతమున కొట్టుకొనిపోయెను. బాపట్లనిప్రజలు, బాటసారులు అకులవలె కొట్టుకొనిపోయి పైలుకట్ట పుణ్యమున అక్కడ ఆగిపోయినారు. బాపట్లకును చీరాలకును మధ్యనున్న రోడ్డు 3 అడుగుల ఎత్తునయిసుకతో నిండినది. బాపట్ల తాలూకాలో నుండు 120 గ్రామములలో 75 గ్రామములకు ఎక్కువనష్టము కలిగెను. బందరు బెజవాడ రహదారి నిష్ప్రయోజనమైనది. టెలిగ్రాఫ్ తీగెలు చెడిపోయెను. రైల్వే కాబిల్‌లు నాశనమాయెను. రైల్లరాక పోకలకు అటంకముకలిగెను. రేపల్లె తాలూకాయందు మెట్ట పైర్లు మిరప, పసుపు, కంది, జొన్న, కాయగూరలు, అరటితోటలు, మొదలయినవి పూర్తిగా చెడిపోయినవి. బందరునగరంలో ఉప్పెన మరల వచ్చునని అరచేతిలో ప్రాణములు పెట్టుకొని భయపడుచుండిరి. కాకినాడలో ఒక్కరాత్రి 15 అంగుళములవర్షము కురిసిబీదలగుడిసెలన్నియు నేలకూలెను. ఇండ్లు పడిపోయెను. గ్రామము లన్ని ప్రకృతిసర్వములచే జీర్ణావమాన మయ్యెను. ఈతుపాను సంక్షోభమువలన లక్షలకొలది ఆస్తి నష్టము, ప్రాణనష్టము, పశు నష్టము సంభవించెను. నేడు రైతుపరిస్థితులు కడుదుర్భరముగనుండి జీవనము గడపుట యొక పెద్దసమస్యగ యేర్పడి యున్నది. మూలిగేనక్కపై తాటికాయ పడ్డట్లు, యీ తుపాను వారిస్థితినిఅతి ఘోరముగ చేసిపైచెను, దీనిదెబ్బ నుండి రైతుకోలుకొనుట మరెన్నిటికో.

గుంటూరు జిల్లాలో తుపానునలన నష్టపడిన వారి సహాయార్థం ప్రభుత్వం వారు 10 వేల రూపాయలను ప్రస్తుతం శాంక్షనుచేసిరి. ఆర్థికసభ్యుడు ఆపాంత సంచారముచేసివచ్చిన పిమ్మట గొప్ప మొత్తమును యిచ్చెడ ని తెలియున్నది. గుంటూరు జిల్లాబోర్డువారు రు 1000 లు తుపానునిధికి శ్యాంక్షనుచేసిరి. గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘమువారును నష్టపడిన ప్రజలకు సహాయచేయ యత్నించుచున్నారు. చీరాలయందొక తుపాను రక్షక సంఘము యేర్పడినది. కడప కాంగ్రెసు సంఘమువారు కూడా ఒకనిధిని యేర్పాటు చేయుచున్నారు. మరియు అనేక నిధులు యేర్పడుచున్నవి. ప్రభుత్వము వారు వెంటనే తుపానువలన నష్టపడిన ప్రదేశములందు సంచారముసల్పి ప్రజలకు విరివిగ సహాయము చేయవలసి యున్నది. పడిపోయిన బీదవారికి ధన సహాయముచేసి గుడిసెలు లేవనెత్తించవలెను. పైరులకు పూర్తి రెమిషన్ ఇవ్వవలెను. జిల్లాబోర్డును, మునిసిపాలిటీలును, తదితర ప్రతిసంస్థలును ధన సహాయము చేయవలెను. ఈసహాయము చేయుటలో పార్టీ భేదములుగాని, కుల వైషమ్యములుగాని, రాజకీయ భేదాభిప్రాయాలనుగాని పాటింపక ప్రతివారును నష్టపడినవారికి తోడ్పడుట అత్యవసరము. మానవసేవయే భగవంతుని సేవ. కావున ప్రతివ్యక్తియు యథోచితముగ సాయపడెదరుగాక యని కోరుచున్నాము.

వ్యవసాయనుకు కాంగ్రెసు పేయరు, డిప్టిమేయరు

మదాసుకార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెసునకు అపూర్వ విజయము చేకూరెను. మొత్తంజనరల్ స్థానములకు 7 గురు జస్టీసు సభ్యులు మాత్రమే విజయమొందుట జస్టిసు పార్టికి ప్రజలయందుఏపాటి గౌరవము కలుకుబడి కలదోస్పష్టమగుచున్నది. జస్టిసుపార్టి 17 స్థానములకు మాత్రమే పోటీచేసి 6 స్థానములనుగెల్చెను. కాంగ్రెసుపార్టి 37 మంది అభ్యర్థులనునిలిపెను. వీరిలో 27 మందిగెల్చిరి. కాంగ్రెసు స్త్రీ అభ్యర్థులు ముగ్గురును గెలుపొందిరి. కాంగ్రెసేతరులకు పదిమందికి ధరావతులు పోయెను. ధరావతులు పోయిన వారిలో ముగ్గురు జస్టిసువారు. మొత్తం ఇవ్వబడిన ఓట్లలో 100 కి 66 వంతులు కాంగ్రెసువారికిన్ని 17వంతులు జస్టిసు వారికిన్ని వచ్చినవన్న జస్టీసుకు అవమానకరమైన ఓటమి సంభవించెనని అంగీకరింపకతప్పదు. కాంగ్రెసు పక్షమున కె. శ్రీరాములు నాయుడుగారు మేయరుగను, యం. భక్తవత్సలంగారు డిప్టిమేయరుగను పోటీలేకనే ఎన్నుకొనబడిరి. కాంగ్రెసు టిక్కెట్టుమీద గెలుపొందిన అభ్యర్థులు, విజయానంతరం రంగులు మార్చకుండ స్థిరముగ నుండిరి.

ఈఎన్నికలు కాంగ్రెసు ఎడల ప్రజలలో నెట్టిఉత్సాహము ప్రేమప్రపత్తిల్లుచున్నదియు చాటగలవు. జస్టీసుపార్టికి వున్న అధికారబలం ధనబలం కాంగ్రెసుకు లేదు. అట్టిచో జస్టీసు వారికి ప్రధాన కార్యస్థానమగు మదాసునందే తలయెత్తుకొనజాలని ఓటమి కలుగుట జస్టీసుపతనముకాక మరేమగును?

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలు.

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలకు నామినేషనులు 7 వ తేదీన, ఎన్నికలు 23 తేదీన జరుగనున్నవి. కాంగ్రెసు యీ ఎన్నికలలో పోటీ సల్పుచున్నది. స్థలాంతరమున కాంగ్రెసు మానిఫెస్టో ప్రకటింపబడియున్నది. అందు దేశీయులు కాంగ్రెసునకు ఎందుకు ఓటివ్వవలెనో వివరింపబడియున్నది. నేడు జిల్లాబోర్డు ఎన్నికలలో ఓటు అర్థించునది వ్యక్తులు కాదు. ఓటర్లు యిచ్చుఓటుతో గౌరవ గౌరవములు చెందునది వ్యక్తులకుకాదు దేశమువై ఎంతో త్యాగముచేసిన, ఎన్నిదో ప్రాణముల సైతము అర్పించిన, పవిత్రమగు కాంగ్రెసుసంస్థకు యీ కీర్తిప్రతిష్టలు చెందును. కాంగ్రెసు అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూగారు నెల్లూరు జిల్లాలో పర్యటనము నల్పి నపుడు కాంగ్రెసునకు ప్రజలు ఎందునకు తోడ్పడవలెనో విశద పరచి యుండిరి. వారి ఆదేశములను విన్న వారందరును యీ ఎన్నికలలో వాటిని జ్ఞప్తియందుంచుకొని తమ పవిత్రమైన ఓటును మొఖమాటములకుగాని, ఒకపూట గంజినీళ్లకుగాని, దుర్వినియోగపరచక కాంగ్రెసు అభ్యర్థులకిచ్చి, తమగౌరవమును, కాంగ్రెసు గౌరవమును, దేశీయ గౌరవమును కాపాడెదరుగాక యని కోరుచున్నాము.

దక్షిణభారత రైతాంగ ఫెడరేషను సభ

16 తేదిన మదాసులో

ఈనెల 16 తేదిన మధ్యాహ్నంబార్జి ఔనుయందలి 23 స్ట్రింగరుస్ట్రీటులో గల తమ ఆఫీసునందు దక్షిణభారత రైతాంగ ఫెడరేషను వారి సభాధ్యక్షులు దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుగారి ధ్యక్షతనజరుగును. రానున్న ఎన్నికలు, రైతులపరిణామిక, రైతురుణ యాత్రలు పొగాకు, పత్తి, చెఱకు, గాఫీ, టి, పంటల పండించు రైతుల రక్షణార్థమై ఉప సంఘాల నిర్ణయించుట సంఘ నియమావళిని స్థిరపరచుటాదిగాగల విషయములు చర్చింపబడును.

గో. రంగానాయకులు.
ప్రధానకార్యదర్శి.

కలెక్టరు గారికొక మనవి.

వెంకటగిరి దివిజ పోలీసు ఆఫీసర్లనుండి వార్నింపబడెను. గత పర్యాయంకూడా హుంధ్రోణం జరిగింది. పోలీసు బందోబస్తు గూడ నెల్లూరునుండి పుట్టివారిని పంపబడెను. వెంకటగిరి పోలీసు మాకు అవసరంలేదు. కారణములు తమకు తెలియనివేమున్నవి?

—వెంకటగిరి నిస్సహాయపౌరులు.

స్త్రీలకు నిర్బంధ మిలిటరీ తర్బీయతు.

తుర్కిస్థానపు స్త్రీలకు నిర్బంధ మిలిటరీ శిక్షణ ఏర్పాటుచేయుటకు సూచి ఆలోచనలు జరుగుచున్నవి.

విశ్వనాధుని నిర్యాణము

కోవూరు ప్రజల ఆక్రందనము

విశ్వనాథ సుబ్బరామయ్యగారు గొప్ప ఆయుర్వేద డాక్టరు, దేశభక్తుడు, కాంగ్రెసు సేవకుడు పేదప్రజలకు కల్పతరువు.

మొన్నటి కోవూరు యూనియను బోర్డు ఎలక్షనులో అహోరాత్రము పనిచేశాడు. ఏమూల జూచిన అతని పిలుపే, పిలుపు. విన్నా అతని పలుకే, ఎక్కడజూచినా అతనే తిరిగేడు. విశ్రాంతి లేదు. అధైర్యంలేదు. పెట్టి పోషించేవారి పూర యెంతమందున్నా విశ్వనాథుడు మాకేలా దంటే సామాన్య ప్రజంతా మారు పలికిందన్న మాటే!

ఎలెక్షను అయింది. ఓట్లు లెక్కించారు. తన పక్షం [illegible] విన్నారు. అపట్టరాని సంతోషమో, అనిర్వచనీయ శ్రమో కాని విశ్వనాథుని జబ్బు పడకవేయించింది. ఎక్కువ లక్ష్యం చేయలేదు. జబ్బు అట్టుండగానే ఆవేశ జనంవచ్చి విచారించి పోతున్నారు సామాన్యప్రజ ముఖ్యంగా.

4 వ తేది దుర్దినం తీవ్రమైనట్టి హృదయ దౌర్బల్యంచే విశ్వనాథుని ఆత్మ నిర్గమించింది. ఈవార్త గ్రామంలో వ్యాపించింది. అనేకమిజనంకి రంగడి గరుడోత్సవంవాడు గూడ చూడం. అపార్టీ లేదు. యీ పార్టీలేదు. అంతా మానవారణ్యమై పోయింది. దుఃఖించని ప్రాణిలేదు. పాటకజనమంతా పనిపాటమానారు. వర్తకశ్రేణంతా బజారు మూసింది. పేదపేల ప్రజ. ఏరాజుకు జరుగుతుంది యీ అశ్రుతర్పణ!

కోవూరు జనాభేగాదు, చుట్టుప్రక్క చిన్న తాలంతా వూరుగారు. శవదహనపర్యంతరకు యీ ప్రజాసమూహమంతా అనుగమించింది. ఈ విశ్వనాథునికింత ప్రజాశక్తుందని మిత్రబృందానికూడా తెలియదంటే అతిశయోక్తి కాదు.

వగలు 2 గంటకు విశ్వనాథుని ఆత్మ స్వర్గం చేరింది. పావురత్వంలేక శవాన్ని దహించేవరకు యీ ప్రజాసమూహమంతా అతని మృతమూర్తిని దర్శించి సాశ్రునేత్రాలత వదులూసాల్తో యిండ్లకు మరలారు. అహ్హా! ఆప్రజల్లోగల్గిన ఆవేదన చూచి తీరాలేగాని వాగోంట్లు వర్ణింప సాధ్యంగాదు.

తెనతిరిగివచ్చే మాకనజాచి ఒక వట్టివాడ్డ బుడ్డిగాడు "సుబ్బరామయ్య స్మశానంలోఉపన్యా సమిస్తున్నాడు అక్కడకెళ్లండి" అని అన్నాడట. యీ మహానుభావుడి లేదంతోగూడ వందలాది సంభాషణ విస్తావంచేసుమాత్రం యిందులో సుమారంది వస్తారాకి యీలాంటి కర్కశకహృదయాల చిత్తవృత్తికి అర్పితర్పణకు సంభావన కాలోఅంకి అతుచ్ఛమానవుని అవాచోచ్ఛారణకు విన్నవారంతా చీవాట్లు పెట్టారట.

4 తేది కోవూరంతా ఒకకుటుంబమైంది. పేదవారు మొదలు పెద్దవారిదాకా కంటనీరు కార్చనివారులేరు యేఒకరిద్దరో తప్ప. ఇక మాత్రముద్వేషకెక్కడ? ఎవరికంటే వారికే ఎప్పుడంటే అప్పుడు వైద్యవిధానం గానేగాక అన్నివిధాల సాయపడ్డ ఒక అపూర్వవ్యక్తి అస్తమించాడంటే కోవూరుమారు పెట్టిన కొంగుబెట్టుగొని యేడుస్తున్నది. విశ్వనాథుని ఆత్మకు శాంతి గలుగుగాక.

ఓం శాంతిశ్శాంతిః

—ఒక మిత్రుడు

మద్రాసునకు కాంగ్రెసు మేయరు.

మొత్తం సభ్యులు	65.
కాంగ్రెసుపార్టీ బలం	37.

నగరమున ఓటరుల సంఖ్య	...	82864.
ఓటు చేసినవారి సంఖ్య	...	26269.
కాంగ్రెసుకు ఓటిచ్చినవారు	...	16603.
జస్టీసుకు ఓటిచ్చినవారు	...	4634.

కాంగ్రెసుకు ఓటుచేసినవారు	100 కి 66.
జస్టీసుకు ఓటుచేసినవారు	,, 17.

చెన్నరాష్ట్రానికంతా మద్రాసునగరం గుండెకాయవంటిది. ప్రభుత్వంవారి ఉన్నతాధికారులు, గవర్నరులు, వుండుచోటు. వివిధ దినపత్రికలు వెలువడేచోటు. జస్టీసుపార్టీ పుట్టిపెరిగిన పుణ్యక్షేత్రము. జస్టీసు నాయకులు, మంత్రులు, సంస్థలు నిలకడైననగరం. ఇది జస్టీసుకు బలమైనకోట అని జస్టీసువారు ప్రగల్భాలు కొట్టుకొనేవారు. అలాంటికోట గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసువారిచే వశపరచుకోబడింది. శాసనసభా బై ఎలక్షనులోకూడా కాంగ్రెసుకు అఖండవిజయం కల్గింది. ఈమాటు కార్పొరేషను ఎన్నికల్లోకూడా వశపరచుకుంది. జస్టీసువారికి తీరని అవమానం కల్గింది.

మొత్తం 40 డివిజనులలో 4కి పోటీలేదు. వీటిలో 8 గురు కాంగ్రెసువారు, ఒక జస్టీసువారు వచ్చిరి.

మిగిలిన 36 లోను 35 డివిజనులందు కాంగ్రెసువారు పోటీచేసి 27 స్థానములను గెల్చిరి. జస్టీసువారు 17 స్థానములకు మాత్రమే పోటీచేసి 6 స్థానములను గెల్చిరి. తక్కిన 6 గురిలోను కాంగ్రెసు బోర్డువారిచే నిలబెట్టబడని కాంగ్రెసువారు 2, స్వతంత్రులు 4 గురు. కాంగ్రెసువారు పోటీచేయక వదలిన డివిజనులోను జస్టీసు అభ్యర్థి గెలచెను.

ఈ 40 గాక, మూడు నిమ్నజాతి స్థానములను, రెండు కార్మిక స్థానములకును ఎన్నికలు జరిగెను. నిమ్నజాతి స్థానములకు పార్టీ పోటీలేదు. కార్మిక స్థానముల రెంటిలో ఒకటి కాంగ్రెసుకు లభించినది.

జనరల్ సీట్సులో కాంగ్రెసు తరపున నిలబడిన శ్రీలు మువ్వురును విజయమొందుట గొప్ప విశేషము. అదంట రుక్మిణమ్మగారితో పోటీచేసిన జస్టీసుపార్టీ ప్రధాన పురుషులలో నొకరగు సుందరరావు నాయుడుగారు 181 ఓట్లతేడంతో ఓడిపోవుట అవమానకరం.

ఎన్నికలలో కాంగ్రెసు సభ్యులు 28 మంది వచ్చిరి. ఆంధ్ర వాణిజ్యసంఘము తరపున వచ్చిన అభ్యర్థియు, బట్టల వర్తకుల సంఘము తరపున ఎన్నుకొనబడిన అభ్యర్థియు స్వతంత్రముగనిలచి కాంగ్రెసు అభ్యర్థుల నోడించిన స్వతంత్ర కాంగ్రెసు వాదులిద్దరు కాంగ్రెసు పక్షములో కలసిరి. వీరితో కాంగ్రెసుపక్ష సభ్యులసంఖ్య 32. మారిన శాసనము ప్రకారము పురపాలక సంఘమునందు 65 మంది సభ్యులుండవలెను. అందు 60 మంది సాధారణ సభ్యులు. మిగిలిన 5 గురు ఆల్డర్ మెన్ అని పిలువబడుదురు. సాధారణ సభ్యులందరు కలసి యీ 5 గురిని ఎన్నుకొనవలెను. ఎన్నికలో యస్. సత్యమూర్తి, టి. ప్రకాశం, యాకూబ్ హాసేన్, టి. ఏ. మీనాక్షీ సుందరం, డా॥ ముత్తులక్ష్మీ రెడ్డిగారు విజయమొందిరి. ఈ 5 గురితో 65 మందిలోను కాంగ్రెసు బలం 37.

గూడూరు వార్తలు.

పంచాయతీగొడవ.

పంచాయతీ బోర్డు ఎలక్షనులో పాతరంగారెడ్డి పార్టీకి 9 స్థానాలు కొత్తగొండయ్యనాయుడు పక్షానికి 7 స్థానాలు వచ్చాయి. [illegible] ఏమి చేస్తే, ఎవరు చేయిచేస్తే, యిద్దరు మెంబర్లు యొంగిలి వానికి లేకొండయ్యనాయుడు పార్టీగూడ పోటీచేస్తుంది. ప్రజాభిప్రాయమూరుతాలు రంగారెడ్డిగారికి వ్యతిరేకంగా వస్తువి. వేళకాలాల గమనించాలి. ప్రాప్యదృష్టిగలవారు. మారెడ్డిగారైనా గమనిస్తారో లేదో!

చీకిరెడ్డిపోటీ

జిల్లాబోర్డుకు పెళ్లకటి గారితో పోటీచేయడానికి చెన్నూరుచీకిరెడ్డిని పోటీకిస్తున్నారు ఏల్కవారు. పెళ్లకటి వరింగరాఖ్యుడికిపోటీ పెట్టడమే కాదు; మరెట్టికిక్కవిఖించినా సాపంలేదు. సకల సామగ్రియుక్తుడైన ధనవంతుడైన శ్రీవారికోక్కనా ఎందుకమన్ననగూడదు? మనిష్యుహాక తెలుపు నొక్క చిరునవ్వు ఎందుకు నవ్వాలి? Yes అని ఒక్కమాట రామన్నదగ్గర అనుంటే తేలెంతుకోంగనడియుండు గదే యీపాటికి? (వార్తాలమూలంగా) కోమారెడ్డి తేలెంతుకడే అర్థసింహాసనంమీద యెక్కించమనుకో? అతెందరు పనైనా యిప్పిస్తామని ఆశగొల్పి చెన్నూరువారికి దరైనంత చెరువు కాన్వమనను కట్టి పెట్టుయినా అక్షణంతో దేమందుకో? ఎలెక్షనెందాకానో యీవా తరంగాల్లో) ఈలాంటివరాల్నంతా కాలదన్ని కొన్నరెడ్డిగారికి యీశాస్త్రి కావాలిసింతే? ఎందాకాలంగూడా అదానకాలంమాదిరి మనుచక పాద్యోకరెడ్డిగారిరాశకన్యానికి "చీకిరెడ్డి" యికే జక్షకాయిచ్చి చైతన్యంగల్పించిన శ్రీవారిఘనాన్ని మిదనూరు నరసన్నాయుడుకంటే అధికులు అని యమవతో భరిమనుదున్నా, వదకమీదనుంచే పన్నెండు వార్డులలో పోటీచేసిన రాజకర్తపరాయణుడున్నా, తెనోళ్లవచ్చిమతిస్తున్నారు.

జైసీతారాం

స్టేటుకౌన్సిలు ఎన్నికలు.

నామినేషనులు 9—11—36

ఎన్నికలు 14—12—36

కాంగ్రెసు అభ్యర్థులు

1 రామదాసు పంతులుగారు

2 వెల్లింగిరి గౌండరుగారు

3 నారాయణదాస్

గిరిధరదాసుగారు

స్టేటుకౌన్సిలుఓటరులారా!

ఎన్నికలలో పై కాంగ్రెసుఅభ్యర్థులకు విజయము చేకూరునట్లు తమఓట్లనొసంగి నత్సానిబోగ పరచుకొనండి.

మేయరు డిప్టిమేయరు ఎన్నికలు.

5 వ తేది పై ఎన్నికలు జరిగెను. కాంగ్రెసు అభ్యర్థులు కె. శ్రీరాములు నాయుడుగారు మేయరుగను, ఎం. భక్తవత్సలం మొదలియారుగారు డిప్టిమేయరుగను ఏకగ్రీవముగ ఎన్నుకోబడిరి.

కాంగ్రెసు ప్రచారము.

(ఉదయగిరి తాలూకా)

తే 25-10-36 ది నుంచి తే 1-11-36 ది వరకు ఉదయగిరి తాలూకా యందు కాంగ్రెసువారల ఎలెక్షను ప్రచారము జరుపబడినది. శ్రీయుతులు మేడపాటి సీతారామిరెడ్డిగారు, శ్రీగిరాజు నారాయణరావు గారు, పూడి సుందరరామిరెడ్డిగారలు ప్రచారము నిమిత్తము పోయివుండిరి. వందవరం, చుంచులూరు, నాయుడుపల్లి, కలి నాయుడిపల్లి, కొత్తపల్లి, సింగనపల్లి, రంపసముద్రం, రావిళ్ళవారిపల్లి, కావోలు, అయ్యవారిపల్లె, బిజ్జంపల్లి, గంగులవారి చెరువుపల్లి, బండవాడ, ఏపెలకుంట, చిలకపాడు, పెట్టిసముద్రం, చినమాచనూరు, నిరదనంపాడు, భీమవరం, నందిపాడు, సీతారాంపురం, సింగారెడ్డిపల్లి, దుత్తలూరు, అప్పసముద్రం, మంగళ్ళనాయుడిపల్లి, సోమలరేగడ, నర్రవాడ, తెడ్డుపాడు, వరిగుంటపాడు, రామాపురం, బోయమడుగుల, గువ్వాడి, ఇపరపల్లి, గండిపాళెం మొదలగుగాగల గ్రామములందు ప్రచారము సల్పిరి. కర్నప్రతిపాలకపల్లె, చాకలకొండ, వింజమూరు, గుండెమడకల, మర్రిపాడు మొదలగు గాగల గ్రామములకు పోజాలక పోయిరి. సామాన్యముగా ప్రతిగ్రామమందును, సభలు జరిపి, శ్రీగిరాజు నారాయణరావుగారున్నూ పూడి సుందరరామిరెడ్డిగారున్నూ ఉపన్యసించిరి. గ్రామములలో ఎలెక్షనుకాను పోవుటయే తడవుగా, మనదాస్యమును బాప ఎత్తబడిన జండాలు కాను కిరుప్రక్కల నానుమంద, ప్రజలు గాంధి మహాత్ములు వచ్చినారను కేకలతో తమ కుర్రలే మను తెలియుమ్మమా గుంపులు గుంపులుగా గూడుచుండిరి. వుపన్యాసానంతరము, కాంగ్రెసుకు ఓటు నిశ్చయించగించు వారలు చేయి యెత్తవలసినదని కోరగా వందలకొలది చేతులెత్తుమా వారి దేశభక్తిని వెల్లడించుటయేగాక, ప్రచారకుల కమితోత్సాహమును గలిగించుచుండినది. ఉదయగిరి తాలూకా మోటుతాలూకాయనియు, యే ఒకరిద్దరి దాష్టీక దౌర్జన్యములకులోనై ఓట్లనంతయూ మనకిచ్చెదరని భ్రమసి కాళోలు రెడ్డిగారి అనుచరులు నెల్లూరు ట్రంకురోడ్డు కాఫీహోటళ్ళలో కాంగ్రెసు వారికి ఉదయగిరి తాలూకాలో ఒక్కఓటున్నూ రాదనుచున్నారట. మోటుమనుజుల యందే యిప్పుడు సత్యముండుట సత్యము సెరిగినారు. త్యాగము చేయలూనినారు. అబద్ధ అసత్య ప్రచారములకును, జమీందారుల దౌర్జన్యములకును లొంగుకాల మంతరించినది. జమీందారులకు రైతులపైగల అధికారమును గుర్తించినారు. ఈబెదరింపులకు యిక లొంగమనుకున్నారు. సంఘబలమని గుర్తించినారు. సత్యమే జయమని తెలసినది.. రంగుపెట్టెల పద్ధతి వీనికి చేయూతనొసగినది. నానాపోట్ల జరుగు కాంగ్రెసు జయమును తెలిసికొనుటకే యే కొండ కొంపలకుగూడా పత్రికలు రవాణా యగుచున్నవి. జస్టీసుకాల మంతరించినది. కాంగ్రెసు విజయము కనపించు చున్నది. ఉదయగిరి తాలూకా యీ తేకనేక యందు తెనుకంబ చేయుటకే [illegible] క్రీసు పేరుచెప్పినచో గ్రామములలో పసువు దక్కుటలేదు. కాంగ్రెసు పేరు చెప్పినంతనే పల్లెజలలో మహోన్నతానమా పాడము పన్నది. యీరీతిగా ఉదయగిరి తాలూకాలను కాంగ్రెసువారి అఖండవి ప్లవము సాగుచున్నది. ధర్మమే జయతి,

—ఒక విలేఖరి.

బాపట్ల, చీరాల, ఒంగోలు పరిసరములు, గుంటూరు, రేపల్లె, తెనాలి, కాకినాడ, బందరు మొదలగు ప్రదేశములో 26 తేది ప్రారంభమైన తుపానువలన అపార నష్టము కలిగెను. కొన్ని ప్రదేశములలో కలిగిన బీభత్స వర్ణనాతీతము. అనేక మరణములు సంభవించెను. పంటలు పూర్తిగ నాశనమాయెను. పశునష్టము విశేషముగ కల్గెను. చెట్లన్నియు కూలిపోయెను. గ్రామములు జలమయమాయెను. భోజన వస్తువులన్నియు చెడిపోయెను. రైల్వే రాకపోకలకు ఆటంకము కలిగెను. వేలకొలది పూరియిండ్లు కూలిపోయెను. పెంకుటిండ్లకు, పెద్దపెద్ద భవనములకు విశేషనష్టము కలిగెను. అన్నివర్గముల, అన్నితరగతులవారికి తీరని నష్టము సంభవించెను. ప్రతి గ్రామమందును కలిగిన భీభత్సమునుగురించి వ్రాసినచో పెద్ద గ్రంథమగును. కొన్ని ప్రదేశములలో కలిగిన ఘోరమునుగురించి క్రింద తెలుపబడినది.

కాకినాడ.

మూడు రోజులు తుపాను గాలివర్షము తీవ్రముగా సంభవించెను. ఒకనాడు రాత్రి 15 అంగుళముల వర్షముకురిసెను. పట్టణమంతయు నీళ్ల మయమాయెను. చెట్లు పడిపోయెను. గోడలు ఇండ్లు, వీధుల గుడిసెలు పడిపోయెను. పట్టణము నకు చుట్టుప్రక్కలనుండు గ్రామములు నీటి ప్రవేశములాయెను.

చీరాల.

చీరాల పరిసర ప్రాంతాలు కూలనిగుడిసెగాని, పూరిల్లుగాని, పెంకులుతేచి పోవనియిల్లుగాని, చీరాల పేరాలలో మచ్చునకైనను గానరాదు. గ్రామములోనిచెట్లు అన్ని పెద్దవిచిన్నవి వ్రేళ్లతో సహా పెకలింపబడెను. ఇండ్లమీద ఎగిరిపోయిన పెంకులు వీధులలో దిబ్బలు దిబ్బలుగా పడెను.

చీరాల పేరాల రూపము అరణ్యమువలె యేర్పడెను. కొట్ల దుకాణములలో గుడ్డలు తడిసి చాలా నష్టముకలిగెను. 20 వేల పూరిండ్లు గుడిసెలు నాశనమైనవి. 10 లక్షల వరకు నష్టము కలిగెను. రైల్వే రాకపోకలకు యిబ్బందికల్గెను. రెండు క్యాబిన్లు నాశనమాయెను. సూర్యు పెద్దు పూర్తిగా శిధిలమాయెను. రైలు పట్టాలమీద యినుక, చెట్లు పడిపోయెను. పూరిలోని అన్ని ఆఫీసులకు దెబ్బతగిలెను.

బాపట్ల.

సుడిగాలి చెట్లను పెకలించివైచెను. పట్టణమంతయు పాడుగోరుచుండెను. అన్ని కట్టడములు చాల నష్టముపొందినవి. 15 వేల జనుల ఇండ్లు నాశనమాయెను. వేలలోని గొడ్డెలకు, పశువులకు చాల నష్టముకలిగెను. పట్టణమంతయు పశువుల మృతకళేబరములతో నిండిపోయెను.

పడిపోయిన యిండ్లు, విరిగినచెట్లు, కప్పులు లేచిపోయిన యిండ్లతో పట్టణము శోచనీయముగ నున్నది. పెంకుటిండ్లపై పెంకులు గాలిపటముల వలె ఎగిరెను. పరిసర గ్రామములలో పశువులకు విశేషనష్టము కలిగెను. ఒక మారాయులంక అనే గ్రామంలో 200 పైగా చనిపోయినవట. పైరులకు విశేషనష్టము కలిగెను. బాపట్ల తాలూకాలో 100 గ్రామములకు తీరని నష్టము కలిగినట్లు తెలియుచున్నది.

అప్పికట్ల, పూండ్ల, బేతెపూడి మున్నగు గ్రామములకు "ఉప్పెన" వచ్చుటవలన కొల్లలు పచ్చి పైరును నాశనముచేసినది. యీ తాలూకాలో మొత్తం 300 మందికి పైగా చనిపోయిరి.

నిజాంపట్నం.

పూరియిండ్లు నేలమట్టమాయెను. పెంకుటిండ్ల మీది కప్పులు లేచిపోయెను. వృక్షములన్నియు

సహా చెట్లన్నియు విరిగిపడెను. పైరులన్నియు జలమయమాయెను. కొమ్మమూరు కాలువలో ఏడెనిమిది పడవలు మునిగిపోయెను. వందల కొలది పశువులు చనిపోయెను. 2000 మంది ప్రజలు తిండి, గుడ్డ, నీడలేక అవస్థపడుచున్నారు.

స్వర్ణగ్రామం.

గృహములు యావత్తు పెంకుటిండ్లతో సహా చదునైపోయినవి. పశుగణ నాశనము చెప్ప నలవికాదు. ఎచట చూచినను దిబ్బలు కూడి పడిరచ్చినవి. జనానికి కట్టుకొనుటకు పొడి గుడ్డలేదు. ఇండ్లలోని భోజన పదార్థములు యావత్తు మట్టిపాలైనవి.

వేటపాలెం.

రెండు మూడు వేల పూరిండ్లు నేల కలసినవి పెంకుటిండ్లు 400 లకు పైగా కూలినవి. ఫ్యాక్టరీలు, పెద్దభవనములు ధ్వంసమైనవి. ఈ గ్రామమున అనేకలక్షల సొత్తు నష్టమయినది. చుట్టుపట్ల గ్రామాదులలో విశేష జననష్టము పశునష్టము, ధననష్టము కలిగెను.

తిమ్మసముద్రం.

క్రొత్తగా కట్టిన ఒక భవనమందు 200 మంది తలదాచుకొనిరి. ఆభవనము కూలి జనమంతయు చచ్చిరి. పరిసరగ్రామాల్లు కేశవరప్పాడు, దగ్గుపాడు, నూతలపాడు, అడిపూడి, తెమిరెడపాడు, రావూరు మొదలగు గ్రామాదులలో గాలివాన తీవ్రతయుండి పశువులు, యిండ్లు, విశేషముగ నష్టమాయెను.

ఒంగోలు తాలూకా.

ఒంగోలుతాలూకా బాపట్లతాలూకా మధ్య గ్రామములయిన కోటపాడు, మొప్పవరము, కొండమూరు, కొండ ముంజమూరు, ఊడవాడ, కొప్పెరపాడు, ఆలకలపాడు, చెందలూరు, పంగులూరు మొదలగు గ్రామాల్లో నివ్వజాతులు వీధరైతుల, కూలీల యిండ్లు పూర్తిగా ధ్వంసము అయిపోయినవి. పశువులకు చాలానష్టము.

తెనాలి

వృక్షములు, పూరిగుడిసెలు చెల్లాచెదరైపోయెను. అరటితోటలన్నియుపడిపోయెను. రైతులు చాలా నష్టపడిరి. చుట్టుపట్ల గ్రామములమీద విశేషనష్టము కల్గెను.

దుద్దుకూరు.

ఈ గ్రామములోను, చుట్టుపక్కల గ్రామములోను ఎక్కువవిలువగల పెంకుటిండ్లు, మిద్దెలు మొదలు కూడకూలినవి. భూమిమీద నిలచిన చెట్టుఒకటికూడ కానరాదు. నశించిన గాయములు తగిలినపశువులకు మేరలేదు. పైరులు నాశనమాయెను.

మంగళగిరి.

ఈగ్రామములోను, ఈఫిర్కాలోని గ్రామములలోను, కిష్ణవైపుగల గ్రామములు, యర్రబాలెం, పెనుమాల కిష్టాయపాలెం, మందడం, వగైరా గ్రామాలలో చాలచోట్ల యిండ్లు కూలుటయు, పొగాకుబ్యారన్లపై కప్పులు పోవుటయు, చెట్లుకొంగిటి వేళ్లతో సహాపడిపోవుటయు పొలములన్నియు వరదమయమై పంట నాశనమగుటయు, అప్పటప్పట మనుష్యులకు కూడా దెబ్బలు తగులుటయు, సంభవించెను. మాగాణి మెట్టపైరులు నాశనమైనవి

ఖాజీపాలెం.

యీ గ్రామంలో 160 యిండ్లకు పైగా పూర్తిగాపడిపోయినవి.

రేపల్లెతాలూకా

ఈ తాలూకాలో గాలివానదెబ్బ తీవలకు విశేషంగాతగిలెను, మెట్టపైర్లు మిర్చి, పసుపు, కంది, జొన్న కాయగూరలు అరటితోటలు, మొదలయినవి పూర్తిగా నాశనమాయెను.

సామర్లకోట వరదలు

సామర్లకోట గ్రామమంతా జలమయ మాయెను. చెరువులుతెగెను. యేలేరుగండ్లుకొట్టుటచే పరిపాలనమునకు విశేషనష్టము. ఈగ్రామం పిఠాపురరాజాగారిది. గండ్లుపూడ్చుటలో వీరు శ్రద్ధవహించక పోవుటవలన గండ్లు తరచుగ పడుచున్నవి.

సంతమాగులూరు

100 కి 75 గృహములు శిధిలమయినవి. పండ్ల తోటలు, పైరుపశువులు విశేషము నష్టమాయెను.

కట్టక్రిందపల్లె ఖూనీ

నెల్లూరుజిల్లా కనిగిరితాలూకా పొట్లపూడూరు మజరా కట్టక్రిందపల్లె వాస్తవ్యుడు మునసబు ఆచార్యుల తమ్ముడు భట్టరు వెంకటనర్సయ్యను గత 25 తేది సాయంత్రం 7 గంటలకు మున్నలి వాండ్ల యింట్లో ఖూనీ చేసినారట.

— ఒక విలేఖరి.

బీహారు అసెంబ్లీఎన్నికలు:
4 గురికిపోటీలేదు.

బీహారు లెజిస్లేటివ్ అసెంబ్లీఎన్నికలలో నిమ్న జాతుల పక్షమున 4 గురు అభ్యర్థులు పోటీలేకనే ఎన్నుకొనబడిరి.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ (లిమిటెడ్)

మచిలీపట్టణము.

మా పట్టాదారులకు యింకను హెచ్చుసౌకర్యములు.

(1) పట్టాదారులకు డైరెక్టర స్థానములు రెండు ప్రత్యేకింపబడినవి.

(2) మూడువేల రూపాయలకు పట్టాలను పొందిన వారందరు ఓటు చేయనర్హులు.

(ఇదివరలో రు 5000 లకు లాభములతోకూడిన పట్టాలను పొందినవారు మాత్రమే ఓటుచేయనర్హులు. ఇప్పుడట్టి నిబంధనలేకుండా రు 3000 లకు ఎపట్టీ క్రింద భీమా చేసినప్పటికి ఓటుచేయవచ్చును.

(3) పట్టాదారులు స్వయముగా హాజరు కానక్కర లేకుండా ప్రాక్సీ ద్వారా ఓటు చేయవచ్చును.

సక్రమాభి వృద్ధిగాంచుచున్న యీ ప్రథమాంధ్ర భీమా సంస్థయందే ఎల్లరును భీమాచేయ ప్రార్థితులు.

అన్నిచోట్లను మంచి కమిషనుపై పలుకుబడి గల ఏజంట్లుకావలెను.

య ర్ర మి ల్లి మం గ య్య, బి. ఏ., బి, యల్.,

కార్యదర్శి.

చిత్తూరుజిల్లాలోని జమీందార్లు.

శనివారపు సుబ్బారావుగారు.

కాళ్యేటివకరం, తిరుపతి దేవస్థానం, కాళహస్తి, పుంగనూరు, పి. యం. ఎ. ఎస్టేటు, బంగారి, మేలుపూడి, జమీందార్లు ధనవంతులలో నున్నారు. ఈజిల్లాలో చినవన్న జమీందార్లే చాలామంది కలరు. తిరుపతి దేవస్థానం ప్రభుత్వమువారి పెత్తనములో నున్నది. వీరికి జమీన యమను నియమించి ఆ ఎస్టేటు అధికారము ఆ జమీనమను అధీనం చేసిరి. ఈతిరుపతి దేవస్థానం కచ్చే ఆదాయముతో ఓరియంటల్ యూనివర్సిటీ స్థాపించాలను కోరిక లు చాలాకాలంనుండి వున్నప్పటికి ఇన్నాటిలు వాదుకయోగాని ఆచరణలోనికి యింతవరకు రాలేదు. మిగతా జమీందార్లలో ప్రజలకు ఆర్థిక రాజకీయ సాంఘికంగా చేసిన సేవయేదియు చెప్పుటకు కనిపించి ఏదియు కనబడిగను.

చిత్తూరు తాలూకా.

1. మ. రాశ్రీ. ముదుటి బంగారు రామదాస ప్పనాయనింవారు జమీందార్ ఆఫ్ బంగారి.

2. మెహర్బాన్ ఇ. దోస్తాక్ పాలెగార్ పాలైయాం పల్లామహలు, ప్రొప్రయిటరు ఆఫ్ గుడిపాటు.

3. మాతుర్ది వీరంగమ్మగారు, పాలాయ గారిని, ప్రొప్రయిటరు ఆఫ్ తుంబా.

4. మెహర్బాన్ ఇ దోస్తాక్ పాలెగార్ పాలైయాం పల్లామహలు ప్రొప్రైటరు ఆఫ్ వారాగంటి.

సబ్ డివిజన్ ఆఫ్ నారాగంటి పాలైయాం

5. ఉప్పలదాడియాం వెంకటాద్రియ్యగారు, ప్రొప్రయిటరు ఆఫ్ తివ్మయ్య పల్లెహద్దు.

6. సోదర సైఫుద్ హుసేన్ సాహెబు గారు, అత్మలింగం వగైరా గ్రామాలు (చనిపోయెను కోర్టులో తగాదాలో వుంది)

7. యఱ్ఱ. శింగారపిల్లె అవర్ఎల్ గారు ప్రొప్రయిటరు ఆఫ్ రామాపురం గ్రూపు.

8. రామస్వామి శెట్టిగారు ప్రొప్రయిటరు, రాగిమనిట్టాడాయి.

9. రామస్వాయ్యగారు ప్రొప్రైటరు, వెంకటాపురం, గొల్లపల్లె.

10. గొల్ల కాలసురప్పనాయుడుగారు, ప్రొప్రయిటరు, హైదుకాడు, ఖండిగాయి.

11. యఱ్ఱ. క్రిష్ణమాచారియర్ అవర్ఎల్, ప్రొప్రయిటరు, కొత్తవెంకటాపురం.

12. ఆర్కాట్ వెంకటస్వామి నాయుడుగారు ప్రొప్రయిటరు ఆఫ్ అవులరంగపల్లి.

13 వేడాగిరి పల్లెయి అవర్ఎల్ ప్రొప్రయిటరు, గారిగిలాపల్లి, కొత్తపల్లె.

14. పాలీమాకేర్ భీమాచార్లుగారు, ప్రొప్రయిటరు, తెలగార.

15. టి. యఱ్ఱ. కాళహస్తి వీరరాఘవులుగారు, ప్రొప్రయిటరు, అరకాలగూర్పు.

16. కె. కృష్ణారావుగారు, ప్లీడరు, చిత్తూరు, (తిరుపతి ఎస్టేటు గ్రామాలలో కొన్నిటికి).

17. శ్రీమతి కాజాబీబీ అహ్మద్ ప్రొప్రయిట్రెస్సు ఆఫ్ కృష్ణాజమ్మపురం.

చంద్రగిరి తాలూకా.

18. మెహర్బాన్ ఇ దోస్తాక్ వంగమ వాయకారం, పాలెగార్, పల్లామహలు, ల్లాహు పాలైయాం.

19. మెహర్బాన్ ఇ దోస్తాక్ పల్లామహలు, వెంకటచంద్రప్పనాయనింవారు, పాలెగార్, ఎల్లంకివారిపల్లె.

20 టి. యఱ్ఱ. రామచంద్రారెడ్డిగారు వగైరా, ప్రొప్రయిటరు :ఆఫ్ పులిచెర్లవగైరా, పుదనపల్లె తాలూకా.

21. మెహర్బాన్ ఇ దోస్తాక్ పల్లామహలు కోదండరామస్వామి వాయునింవారు పాలెగార్, వంకంబాడి, పాలైయాం కాళహస్తి.

పుంగనూరు డివిజన్.

22 సాహెబ్ మహిషిక్ మెహర్బాన్ కారాం ధర్మాయె దోస్తాక్ రాజా నుగుమార్ ఇమ్మిడి సోమశేఖర చిత్రరాయల్ యపోరంక పాలవాద్దూర్ సమస్థానం, ఇ పుంగనూరు పాలెగార్ తెజ, పల్లామహలు, ల్లాహు తాలూ జమీందార్ ఆఫ్ పుంగనూరు.

పూతూరు డివిజన్.

23. ఉప్పలపాడియాం సుబ్బరామయ్యగారు, ప్రొప్రయిటరు ఆఫ్ బంగారుపల్లి వగైరా గ్రామాలు.

24. శ్రీహరి గురుభక్త పరాయణుల్ యాజ శ్రీకుంతు ప్రయాగ దోస్తనీవారు, మహంతు అండ్ విచారణకర్త, ఆఫ్ తిరుపతి తిరుమలై వగైరా జీవాలయములు, తిరుపతి.

25. శ్రీమతి పుంగనూరు పాన్నమ్మగారు, ప్రొప్రయిటరస్సు ఆఫ్ కలగలరాజ ఖండిగాయి వగైరా, తిరుపతి.

26. మేకలతూరు గోపాల ముదలిగారు, ప్రొప్రయిటరు ఆఫ్ కల్లూరు, పాపాజాయుడు పేట, కేణిగుంట.

27. తిరుమలశెట్టి శ్రీనివాసులుశెట్టిగారు, ప్రొప్రయిటరు ఆఫ్ పాడికేడు వగైరా గ్రామాలు, తిరుపతి.

28. స్వామి రాజరాజేశ్వరరావు జేవారిబలకంట్ బహదూరు మహా కాపట్ వారు.

29. బండి బసివిరెడ్డిగారు వగైరా ప్రొప్రయిటరు ఆఫ్ మారేపల్లి.

30. కేసేపల్లి రామిరెడ్డిగారు, ప్రొప్రయిటరు ఆఫ్ విలావరపాసపురం, పెద్దకొండపల్లె.

31. మూలవి మహమ్మద్ ఫీయాజుడిన్ సాహెబు బహదూరు, ప్రొప్రయిటరు ఆఫ్ కేవలం శేషం.

32. రాజకుమార వెంకటపెరుమాల్ రాజా బహద్దూరు, ప్రొప్రయిటరు ఆఫ్ పాండికాపల్లం, కాళ్యేటినగరం.

33. కోటగిరి వీరంగయ్యశెట్టిగారు, ప్రొప్రయిటరు ఆఫ్ అన్నామలైమూలా భాగాయత్ తిరుపతి.

34. అన్నం వెంకటాద్రినాయుడుగారు, ప్రొప్రయిటరు, అదివిమహలుపల్లె

35. కొండూరు వెంకట వరదాచారిగారు, సర్వేయరు, చెంగల్పట్టు జిల్లా.

36. దబ్బు ఎ. వీరాస్వామి మొదలియారు, ప్రొప్రయిటరు ఆఫ్ పిళ్ళారిపట్టు, చిత్తూరు.

(సశేషము.)

వాహిని పత్రికకు తోడ్పడుడు.

ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘమువారి విజ్ఞప్తి

కార్మిక, కర్షకాభిమానమును పెంచుటకై, రైతు ఉద్యమమును ప్రచారముటకై, గ్రామస్థుల మీదజనము, పాటుపడు ప్రజలమధ్య ఐక్యమును ప్రచారమొనర్చుటకై శ్రీయుతులు ఆచార్య ఎన్. జి. రంగా, కామ్రేడ్ పి. రామమూర్తిగారి సంపాదకత్వమున క్రింద, 'వాహిని' పత్రిక వారమునకు రెండు మారు మద్రాసులో ప్రచురింపబడుచున్నది. అయినను దక్షిణభారత కార్మిక కర్షక సమ్మేళనపు ఆఫీసుకూడ మద్రాసులోనే ఉండుటవలన 'వాహిని' పత్రిక, కిసాన్ పత్రిక, అఖిల భారత కాంగ్రెసును అనుబంధించిన ప్రొవిన్షియల్ కాంగ్రెసు ఆఫీసు జనవరినెలలో మద్రాసు నందున్న ఆఫీసుదినములలో కొంతవరకు, "సివిల్ లిబర్టీస్ కమిటీ" కార్యాలయమున స్వాతంత్ర్యము కాపాడస్థాపించబడినది. మరొకవంక మద్రాసు పరిధిలోనివి పీపుల్స్ వాయిస్, ప్రజాశక్తి మున్నగు తెలుగు పత్రికలు చెల్లి చదవలసినదని, కిసాన్ పత్రిక, వాహినిపత్రికాధిపతులకోరినది.

పారు తమపత్రికా స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొనుటకై శ్రీమద్రాసు కాంగ్రెసు కమిటీని పెట్టుకొన్నందులకు సార్థకముగా యీ కార్మిక కర్షకుల కాల "వాహినీ" పత్రికకుసహాయ మొనర్చుటధర్మము.

కార్మిక కర్షకులంతకంటే పంపదల నభివృద్ధి పరచుటకై స్థాపింపబడుచున్న 'వాహిని' పత్రికను పలపెట్టుకొనుట ధర్మము.

కాంగ్రెసు అధ్యక్షుని ఆశీర్వాదము పొందిన 'వాహినీ' పత్రికను వారిబోధనా క్షేత్రమును గ్రోలినవారలు, తడికక ఆ పుష్టిరించుటకు, పాగిం చుటకు, భగ్నముకొనుటకాదాయనము.

ఈ ఆంధ్రప్రజలు, వుదారపుపుష్పము, కార్మిక కర్షక శ్రేయోభిలాషు లెల్లరు తరుకు తోడిన విధాంకర్తవ్యులగుటకి, 'వాహినీ' పత్రికా రక్షణా నిధికి, తమతమ విరాళములను యీక్రిందఅడ్రెసు లకు పంపవలసినదిగా ప్రార్థింతుము. ఎల్లరి విరాళములకు అంధ్రపత్రికా వాహిని పత్రికలందు పత్రికముఖముగా తెలుపుదుము.

1. కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, ప్రధానకార్యదర్శి. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము (పోతుమారుపోస్టు) ఏలూరు తాలూకా.

2. వాహినిపత్రికా సంపాదకులు 28, స్ట్రింగరు స్ట్రీటు మద్రాసు.

3. ఆచార్య జి. రంగానాయకులు యం.ఎల్. ఎ, నకుబోగిలు (పోస్టు)

ఇట్లు

ఆచార్య రంగానాయకులు, గొట్టిపాటి బ్రహ్మయ్య, కొ॥ సత్యనారాయణమూర్తి, కండవరపు వానుమారెడ్డి, చెలపాని వానుశేషరావు, పి. తిమ్మారెడ్డి.

ప్రపంచంలోనే పెద్దసినిమా

ప్రపంచంలోనే పెద్దసినిమా ప్రస్తుతం బొమ్బాయి విక్టరీలో తయారు చేయబడుతూవుంది. దీనిలో మూడు 3 లక్షలమంది నటించినట్లు చెప్పబడుతూవుంది. దీనిలో

నెల్లూరుజిల్లాలో క్షామము

బొల్లు చెంచునరసింహము
(జిల్లాబోర్డు మెం॥ 6)

పోయిన పత్సరము క్షామము యేదత్తసంవత్సరంలోకి ప్రవేశించి ప్రజలను కష్టపెట్టుచున్న సంగతి కొందరికి మనవుల్లకు వచ్చియు రాకయుండెను. ఈసంవత్సరమున్నయో యీ మన నెల్లూరు జిల్లాకున్నూ పాస్తిస్తించునట్లు యేర్పరుట మిగుల శోచనీయమును. అందులో ముఖ్యముగా కర్షకాధారముచేత జీవించు మెట్టకాలాకాలవారికే పాస్తిస్తించుటయు వారు యిప్పటికే పదుచుండు కష్టములు లెక్కింప వలదిగానున్నది. అందులో కారూయి కాలాకా ఒకటి. ఈకారూయి కాలాకా సైసర్గికముగా పెట్టుండునది యందరికి తెలిసినవిషయమే.

ఈకాలాకా వున్న గ్రామములలోని ప్రజలు మామూలుగా ప్రతిసంవత్సరం కేసవికాలము పూర్తి రంభించినది మొదలుకొని కార్తీకుటకు నీర్లుశేక పదుచుండు యిబ్బందులు వర్ణింపుటకే వీలుశే దనినను అతిశయోక్తి కాగాలదు. ప్రజలే కార్తీకుటకు నీర్లుశేక కష్టపడుచుండినప్పుడు, పశువులకు కార్తీకుటకు నీర్లు తగినంత మేతశేక యెన్ని యిబ్బందులు పడుచుండెడిది చదువరులే యూహింపవచ్చును. అయినప్పటికిన్ని పత్రికలయందలో వర్షములు వర్షించుచున్న యెట్లో వాండ్లతిప్పలు వాండ్లుపడుచూ కాలము గడపుచుండెడివారు.

ఈ సంవత్సరము యీకాలాకాలోని ప్రజలు నీటివసతులు కొరకుంటచే కార్తీకునీళ్లకు వూరూరి పోవలసినట్లు తటస్థించుచున్నది. పశువులకు నీర్లుశేక మేతశేక గోల్పోయిన పశువులకు లెక్క యే లేదు.

దైవసృష్టిలోనే యీకాలాకా పెట్టకాలాకాగా యేర్పడినందున తగుపైన వరుమానము శేక పోవుటచే యేపాకార్యములుగాని కలుగజేసికొనుటకు శక్తిశేనివారై యున్నారు. ఈపరిస్థితులలో ప్రజలు పదుచుండు కష్టపరంపరలు దయామయులగు జిల్లా అధికారులుగాని జిల్లాబోర్డు అధికారులుగాని వచ్చిచూచిన వారికే నిదితము కాగలవు. ఈకాలాకా వీక కాలాకా యనియము తగినంత వరుమానము లేదనియు, వరుమానమునకు తగినట్లు పాకార్యములు కలిగించవలయుననుటలో అర్థముండదుగాదు. ఇతర కాలాకాలలో ప్రజలన్నలో వారి పాకార్యములను వారు గమనించుటకు కష్టగలవారై యున్నారు. ఈకాలాకా వరుమానము నకు తగినట్లు నీటివసతులు కలుగజేయుచుండుట చూడ గవర్నమెంటువారున్నూ జిల్లాబోర్డువారున్నూ యీకాలాకాలలోని వీదప్రజల పాకార్యములను బొత్తుగా గమనించుటయే లేదు. ఏలన యీకాలాకాలో నీటివసతులు కలుగజేయుట కెక్కువ డబ్బు కావలసి యుంటుంది. వరుమానమునకు తగినట్లు ఖర్చుచేసిన డబ్బుతో పాకార్యములను కలుగజేయవలయునన్న యీకాలాకావారికి పాకార్యములను పూర్తిగా కలుగజేయుటకు యే పంద సంవత్సరములైనా పట్టును. అట్లు గవర్నమెంటువారున్నూ జిల్లాబోర్డువారున్నూ యీకాలాకా ప్రజల కష్టములను గమనించకపోవుట మిగుల శోచనీయముగానున్నది. ఇకను యీకాలాకా ప్రజలకు గత్యంతర మెన్నటికి లేకలేదు గదా!

ఇటీవల గవర్నమెంటువారు ప్రతిజిల్లాలోను యిచ్చటచ్చట నీటివసతులు మొదలగు పాకార్యములు ప్రజలకు మిగుల అవసరముండునో అచ్చట అచ్చట పెంటనే పాకార్యములను కలుగజేయుటకు

ఎన్నికలు - పోలీసువారి విచారణ

మధ్య పరగణాలలో

మధ్యపరగణాలలో రాబోవు లెజిస్లేటివ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నిలువబోవు అభ్యర్థులగూర్చి (1) పేరు (2) వృత్తి (3) హోదా (4) నడవడిక (5) ఎపార్టీకి చెందినది (6) అభ్యర్థులకు సహాయముచేయు వ్యక్తులు, సంఘముల పేర్లు (7) జయాపజయములు (8) అభ్యర్థిపార్టీని మార్చుకొనకలడా యను విషయములు తెలుపవలయునని నాగపూరు స్పెషలు బ్రాంచి పోలీసు యిన్స్పెక్టరు జనరల్ గారు అన్ని పోలీసుస్టేషనులకు వుత్తర్వులను పంపిరని తెలియుచున్నది.

ఇనాముల బిల్లుకు వైస్రాయి ఆమోదము

కుడివరము మేలువరము హక్కులు రెంటిని కలిగివున్న ఇనాముదారు నజరాణా క్రింద ఒక సంవత్సరపు శిస్తును పుచ్చుకొని కుడివరము హక్కును రైతుకు యిచ్చివేయవలెనని మద్రాసు శాసనసభ ఎస్టేట్సుల్యాండు ఆక్టు అమెండుమెంటు బిల్లుకు వైస్రాయిగారు ఆమోదము తెల్పిరి. ఈనూతన చట్టముక్రింద ఇనాందారుల కుడివరము హక్కులను దరఖాస్తులను ప్రత్యేక ట్రిబ్యునల్ వారు ఆలోచించెదరు.

శిశువైద్యమునకు 5 లక్షలు విరాళము

శిశువైద్యశాలను స్థాపించుటకు సైఫాబాదు ప్రభువు 5 లక్షలను విరాళము యిచ్చిరి.

జర్మనీ హోటళ్లు

ప్రస్తుతం జర్మనీ దేశంలో 60 వేల హోటళ్లు వున్నవట.

గాను యెకనమిక్ కమిటీని నొకదానిని యేర్పరచినట్లు తెలియుచున్నది. సదరు కమిటీలో జిల్లా అధికారులందరున్నూ కాక అఫీషియల్లలో ముఖ్యులగు పెద్దకనుప్యులనుకూడా చేర్చియున్నట్లుగూడా తెలియుచున్నది. ఆకమిటీలో యుండు వారందరున్నూ యిటువంటి వీదప్రజల కష్టనిష్ఠూరములు తెలిసినవారే. గాన సదరు కమిటీ వారున్నూ డిస్ట్రిక్టు బోర్డువారున్నూ యీకాలాకా ప్రజల మొరలాలకించి వెంటనే తగు నీటివసతులు కలుగజేయుటకు పూనుకొందురని మిగుల ప్రార్థించియున్నాగము.

యీమాసము యు వర్షములేక పోయినచో ప్రభుత్వమువారు భూకైస్తులు మురా యిచ్చుటయే గాకుండా కాటకపు పనులు వెంటనే ప్రారంభించి యీకాలాకా వీదకైతులను జీవనోపాధి కలిగించుటకు సర్వసిద్ధముగా నుందురని ప్రార్థించియున్నారము.

సంస్థానాధీశుల సమావేశము

తీవ్రవాదులను ఎదుర్కొనుటకు కన్సర్వేటివు పక్షముగా మారవలెను.

గతవారమున భారతసంస్థానాధిపతుల సభ బొంబాయిలందు జరిగిన ఫెడరేషన్‌లో చేరువిషయం గురించి పిబ్రవరికి వాయిదా వేయబడెను. దేశములోనుండు తీవ్రవాదులను ఎదుర్కొనుటకు సంస్థానాధిపతులందరుచేరి ఒక కన్సర్వేటివు పక్షముగా ఎర్పడవలెనని తీర్మానించిరి.

కండ్లతో మాట్లాడుట

ఆసుపత్రులలో నోటితో మాట్లాడలేని రోగులు కంటితో మాట్లాడు భాష ఫిలెడెల్ఫియాలో ఒకడాక్టరు కనిపెట్టుచున్నాడు. దీని ప్రకారం కుడికన్ను మూస్తే అవునుఅని, ఎడమకన్ను మూస్తే కాదుఅని, తదేకదృష్టితో చూస్తే ప్రశ్నిస్తున్నట్టు కనుగ్రుడ్లను పైభాగానికి త్రిప్పితే ఆకలికొనినటుల కనుగ్రుడ్డు క్రింది భాగానికి త్రిప్పితే దప్పిక గొన్నట్టని తెలుసుకొనవలెను.

ఈవిధంగా రోగులు మాట్లాడకుండా కంటిగుర్తులతోనే తమకు కావలసిన పనులు నెరవేర్చుకోవచ్చు.

జపాను దేశంలో అధికారుల జీతాలు

	నెల 1 కి	
ప్రధానమంత్రికి	రు	800
హ్రశిమంత్రికి	,,	600
ప్రొఫెసరుకు	,,	150

మొదలు 800 వరకు
ఉపాధ్యాయులకు రు 25 మొదలు 75 వరకు

ఇంత తక్కువ వేతనము లున్నప్పటికిన్ని వీరిజీవనము గౌరవము ఏమాత్రం తేసుకువేలు తీసుకునే ఇండియాలోని వారికంటె ఏమాత్రము తక్కువకాదు.

దక్షిణ విశాఖజిల్లా రైతుసంఘము.

దక్షిణ విశాఖజిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శులను మురా॥శ్రీ యస్. నరశింహమూర్తి గారు బొబ్బిలి కాలాకాలో యుండుటచే కొంతకాలమువరకు దక్షిణ విశాఖజిల్లా రైతుసంఘము కా॥ ఆఫీసు తెర్లాంలో ఏర్పాటుచేయ నిశ్చయించడమైనది. ఈ మొదలగు విషయములు సైకార్య నిర్వాహకవర్గ సభ్యులచే త్వరలో తీర్మానించడమగును యుత్తర ప్రత్యుత్తరములు యిటుపై సంఘగౌరవాధ్యక్షులవారి విలాసముచే వ్రాయగోరెదము.

యస్. నరశింహమూర్తి,
జనరల్ కార్యదర్శి.
ద. విశాఖజిల్లా రైతుసంఘము
తెర్లాం, బొబ్బిలికాలాకా
విశాఖపట్నంజిల్లా

చిన్న బిడ్డలకు

లివరుకు

బాల యకృదరీలోహము.

చిన్నబిడ్డలకు ఆకర్షణీయులవల లివరు వచ్చును. ఆలస్యము చేసిన మహాపద్రవము.

పైమందు అద్భుతమైన గుణమిచ్చును వేసుకువేలు బిడ్డలకు నెమ్మదిచేసినాము. వివరములు మందుతో పంపెదము. ప్రకటనాడంబరాల జూచి మోసపోవద్దు.

బీదలకు ఉచితము

విశ్వనాథ వైద్యశాల,
ట్రంకురోడ్డు,
నెల్లూరు.

రేబాల లక్ష్మీనర్సారెడ్డిగారి స్మారకోత్సవము

శ్రీ॥ శ్రీ॥ రా॥ బ॥ రేబాల లక్ష్మీనర్సారెడ్డిగారి స్మారకసభ 30-10-36 సాయంత్రం 5 గంటలకు రా॥ బ॥ ఆమంచర్ల కృష్ణారావుపంతులుగారి అధ్యక్షతను జరిగినది. పెద్దరెడ్లకు వచ్చిరి. రెడ్డిగారి జీవితసంగ్రహము గుమ్మపాటి యేకాది రెడ్డిగారిచే రచింపబడినది. సభలో చదువబడెను. శైల్లఅటంకములవలన చిలుకూరు వీరభద్రరావుగారు రానందున వారికి సంబంధించిన పండితసన్మానము నిలిచిపోయినది. అధ్యక్షులు, కీర్తిశేషుల జీవితశేషము వక్కాణించిరి. వందన సమర్పణముతో సభ విరమింపబడెను.

రెడ్డిగారి జీవితసంగ్రహము

రేబాలవారికి కోవూరుతాలూకాలోని యుత్తరపు పొలూరు వంశపారం పర్యముగ వాసస్థానము. 1869 సం॥న జన్మించిరి. 1905 లో పొలూరున నివాసము మాని నెల్లూరున సుందర భవనరాజమునొందు నిలిచి అందు నివసించసాగిరి.

విద్యాపోషకుడును, రసజ్ఞుడును, ఆంధ్రకావ్యరసాస్వాద పరాయణుడును, ఉత్తమ కృతిభర్తయు సాధుసేవకుడును, అతిథి వత్సలుడును, సత్కార్య ధురంధరుడును, విక్రమసింహపురీ పారలలామ భూషణుడునుగ వెలసెను. లక్ష్మీపుత్రలక్షణముల వీధివిల్లు తదాకారమునకు సదృశమైన సద్గుణ సంపత్తియు పైదికీ దావిపాలుపున అమరియుండెను. సూక్ష్మతవాక్కు, సీతలిక భావనము గుణజనభక్తి, బంధుజనానురక్తి, మిత్రప్రీతి, పెద్దలయందు వినయము వీరి సహజగుణములు.

వ్యవహారమునకు వలయు నాంగ్లభాషా పరిజ్ఞానము అలవఱచుకొనినవిధన రెడ్డిగారు ప్రీతితో నాంధ్రభాషలో కొంతవ్యాసంగము చేయసాగించిరి. శృంగారనైషధము ప్రభావతీ ప్రద్యుమ్నము, కళాప్రపూర్ణోదయము వారికి ప్రియమైన గ్రంథములు. ఎక్కడికి బోయినను అవి కూడ నుండవలసినదే.

ఆర్జించుటయందెంత యభినివేశమో దానిని సముచిత వినియోగము చేయుటయందును రెడ్డిగారికి అట్టిదే.

మంగలకోరువు శ్రోత్రియముపై సాలుకు రు 2800 లు ఆదాయము వచ్చును. ఆ గ్రామమును ధర్మకార్యవినియోగార్థము మూలనిధిగ చేర్చుటేవి దానిపై వచ్చు నాదాయమును, (1) దినదినము పదుగేవురు బీదలకు భోజనము పెట్టుటకును, (2) నెల్లూరనున్న వైద్యశాలయందలి రోగులకు ఏటేట శాలువల నిచ్చుటకును, (3) శ్రీ వెంకటగిరిరాజ కళాశాలయందును, సి. యే. యమ్ హైస్కూలు నందును చదువు బీదవిద్యార్థులకు గొందఱకు విద్యార్థి వేతనము లొసంగుటకును, (5) విక్టోరియా జూబిలీ హాస్పిటలులోని రోగుల సహాయమునకును వినియోగింపవలసినట్లు దానశాసనము వ్రాసిరి. (6) అమెరికన్ మిషన్ వైద్యశాలకు శాశ్వతముగ గర్భిణులను గొనివచ్చు గ్రామాంతరుల వాససౌఖ్యమునకై పదివేల రూపాయల వెచ్చించి పడిగృహముల నిర్మించిరి (7) తమ తల్లిదండ్రులపేర పట్టభద్రులకు రెండు పతకములు ఇచ్చునట్లు ఏర్పాటుగావించిరి. (8) ప్రతిసంవత్సరమును వాలాగుప్రక్క బింక్యమును అనాథులకు, అంగవికలులకు, బీదలకు అన్నదానమునకై వినియోగించుచుండిరి. ఇవిగాక నిత్యనిత్యము యాచకులకుచేయు దానములకును, బ్రాహ్మణులకును, బీదలకును చేయుచుండిన యన్ని సంతర్పణలకును మితిలేక యుండెను.

నెల్లూరిలో పురపాఠముశేని కొంతరెడ్డిగారి నాకర్షించి 60 వేలు ఖర్చుపెట్టి పురపాఠము కట్టించిరి.

బ్ర. శ్రీ. వేదము వెంకటరాయశాస్త్రిగారి నైషధమునకు సంజీవనీవ్యాఖ్యా ముద్రణమునకు రు 2 వేలు యిచ్చిరి.

రెడ్డిగారి ధనవినియోగ ప్రకారము ఆశ్చర్యకరము (1) కుటుంబవ్యయమునకు (2) వర్తక వ్యాపారాది వ్యవహారములకు (3) దానధర్మములకు (4) మూలనిధికి – ఇటు 4 భాగములుచేసి సముచితముగ వ్యయించువారు. మొదటి మూడు పంచులలో నెందుకొఱతపడినను మూలనిధినుండి మాత్రమే పూరించువారు.

ఒకపని చేయబూనుకొన్న కార్యము పొంతముచేయుట వ్రతము. అనుకొన్నంత ధనము నొకపంచిలో అప్పటి ఆ కార్యమును సూచించు నొక చీటి తోడ ప్రత్యేకించువారు.

ఆంధ్ర రైతాంగ విద్యాలయ బ్రాంచి.

తెర్లాంలో

ఆంధ్ర రైతాంగ విద్యాలయము బ్రాంచి నైజామునుండి బొబ్బిలితాలూకా తెర్లాంలో ఏర్పాటుచేయ నిశ్చయించడమైనది. ఈ పరోజన రైతాంగవిద్య ఎల్లరకు లభించేవిధమున ప్రతి ఆదివారము తెరువబడుచుండును. ఆ దినమున నేఆ నేకవిషయములపై యుపన్యాసములు వాదోపవాదములు జరుగుచుండును. దేశీయ మహాపురుషులు కూడ అవకాశములబట్టి విచ్చేయుచుందురు.

ప్రతి ఆదివారము, పార్లమెంటు రాజా. జీ. రంగాగారివద్ద రాజకీయ, ఆర్థిక శాస్త్రములందు శిక్షణ బొందిన శ్రీయుత యన్. వరశింహమూర్తిగారిచే వివిధవిషయములపై యుపన్యాసము లొసంగబడుచుండును. కావున, సమీపము లోను, అవకాశములోను గల దేశీయులు, విద్యార్థులు విరివిగా విచ్చేసి మా విద్యాలయోద్యమము జయప్రదముగా కొనసాగింప గలందులకు వినయపూర్వకముగా ప్రార్థించుచున్నాము.

— విద్యాలయసంఘము.

మసీదులో గడియార ముండకూడదు

పిష్ణయందు క్రొత్తగ నిర్మించిన మసీదులో పెట్టిన గడియారము గంటలు కొట్టుటవలన యీ ధ్వనికూడ మసీదులో నుండకూడదని కొందరాక్షేపించుటచేత గడియారము తీసివేయబడెను.

తుంగభద్ర ప్రాజెక్టు సమావేశము

తుంగభద్ర ప్రాజెక్టునుగురించి మద్రాసు, బొంబాయి, హైదరాబాదు ప్రతినిధుల సమావేశము యీ నెలలో జరుగవలసినది డిసంబరునెలకు వాయిదా వేయబడెను.

పెషావరు జిల్లాబోర్డు ఎన్నికలు: కాంగ్రెసు అఖండవిజయము

పెషావరు జిల్లాబోర్డు ఎన్నికలలో 35 స్థానములలో 25 కాంగ్రెసు రెడ్‌షర్టులకు లభించినవి.

స్టౌ బీడి



ఒకసారి పీల్చి పొగాకుయందలిసువాసన గమనింపుడు

గాంధి మహాత్ముని హిత వచనములు.

స్త్రీలకు.

"స్త్రీ విద్య స్త్రీల యభివృద్ధికి తోడ్పడి, వారి పవిత్రమగు జీవితమును వెలుపుటకు కారణ మాత్రము కావలెను."

విద్యార్థులకు.

"దేశమునందు కోట్లకొలదిగా నున్న దరిద్రనారాయణులకు అన్నవస్త్రములను సమకూర్పవలెనను సదుద్దేశముతో ప్రతివిద్యార్థియును ప్రతిదినమును కనీసము ఒక అరగంట సేపైనను రాట్నముమీద నూలు వడుకవచ్చును. దీనివలన వారి చదువుకొట్టి అభ్యంతరమును పుండదు. ఇందువలన దేశసంపదకు వీరు స్వల్పముగానైనను చేర్పగలిగిన వారగుదురు. మనదేశమునందు చదువురానివారును, సంవత్సరములో ఒకనాడైనను కడుపునిండ తిండితిని యెరుగనివారును కోట్లకొలదిగా నున్నారు. వీరి మేలునకోరి విద్యార్థులు నూలు వడకుటవలన ధనికులును విద్యాధికులునగు విద్యార్థులకును, నిర్ధనులను నిరక్షరకుక్షులునగు నిరుపేదలకును సజీవసంబంధ మేర్పడును."

గ్రంథకర్తలకు.

"విజ్ఞానహీనులగు కార్మిక కర్షకుల ఉపయోగార్థమే గ్రంథములను వ్రాయవలయును. గ్రంథకర్తలు పుస్తకములు వ్రాయునపుడు ఏడులక్షలు గ్రామములందున్న ప్రజలను దృష్టియందుంచుకొనవలెను.

6 లక్షలకుపైగా కాంగ్రెసు సభ్యులు

భారతదేశంలో పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రము గాక తక్కిన అన్ని రాష్ట్రములలో 6 లక్షలకుపైగ కాంగ్రెసు సభ్యులు చేరినట్లు తెలియుచున్నది. గత సంవత్సర మొత్తం 4 లక్షలు.

విమానము విరిగిపడుట

ఫ్రాంక్‌ఫోర్టు నుండి ఎర్‌స్నటోకు వెళ్లుచుండిన వాయువిమానము మంచులో తగుల్కొని పర్వతములకు తాకి పూర్తిగవిరిగి క్రిందపడెను. 37 ప్రయాణీకులు మరణించిరి.

భూమి ఖండముల కలుపు బిల్లు.

చిన్న చిన్న భూములను కలిపి, సమష్టి వ్యవసాయ పద్ధతి ప్రవేశపెట్టు బిల్లును బరోడా శాసనసభ ప్యాసుచేసెను. ఈ శాసనముకు గాను ఖర్చును ప్రభుత్వమే భరించవలెనను సవరణ ఓడిపోయెను.

జ్యోతిష్యము.

(స్థాపితము 1920 సం॥)

మహాశయులారా!

నేను క్రొత్తగా మెస్మరిజమ్ పరుసులుబట్టిన్నీ, కొన్ని జ్యోతిష్యశాస్త్ర గ్రంథములుబట్టిన్నీ, తమ పేరునుబట్టిన్నీ, తమ జాతకములో తమపుట్టిన తారీఖు, తిథి, నక్షత్రం, లగ్నం, పాదం, ఆయుష్షు, గృహసంబంధములో కొన్ని సంగతులు, కష్టములు, సంతానములు, ధన భూలాభములు, గ్రహచారం, లోగడ జరిగిన సంగతులు రాబోవు సంగతులు, దశ అంతరదశ గ్రహాలు, లాభనష్టములు, యింకా అనేక వాంఛములతో గ్యారంటీగా తయారుచేసి తమ జాతకము వి. పి. పి. గా పంపగలను. ముందుగా ఒక జాతకము వి. పి. పి. ద్వారాగా తెప్పించి దాఖలాలు చూడుడు.

1. పుట్టిన తారీఖు మొదలుకొని ఆయుష్షు వరకు ప్రతిసంవత్సర ఫలాఫలితములు వ్రాయుటకు:— ... ... రు 4—3—0.

1. పుట్టిన తారీఖు మొదలుకొని ఆయుష్షు వరకు ప్రతిదినవారి ఫలాఫలితములు వ్రాయుటకు:- రు 10—3—0.

ఇట్లు,
కొర్లాం చంద్రశేఖరం సిద్ధాంతి
గల్లీ నాపడా.
గంజాంజిల్లా, (B. N. Ry.)

నెల్లూరు జిల్లా కోర్టులో

E. P. 14/36.
I. P. 22/35.

రేబాల పట్టాభిరామరెడ్డి ... వాది.
పొన్నలూరు రమణారెడ్డి వగైరా ... ... } ప్రతివాదులు

యీ మెంబరును ప్రతివాదులమీద వాది పొందియుండు డిక్రీనిబట్టి నెల్లూరు తాలూకా నెల్లూరు సబ్ రిజిష్టరులో చేరిన I, II విస్సా వాగిలేటి పాడు శ్రోత్రియంగ్రామంలో 1-వ ప్రతివాదికిన్నీ ఆతని అవిభక్త కొమారుడయిన పొన్నలూరు సుబ్బరామిరెడ్డి ఆ. కోదండరామిరెడ్డి ఆ. రామచంద్రారెడ్డి గార్లకున్ను హక్కుగల విస్తీర్ణం యె 1246-77 ట్లు శిస్తు రు 1745-5-11 లు గల శ్రోత్రియం గ్రామంను జప్తుచేయించినమీదట వేలంవకు తే 14-12-36 దీ వాయిదా వేసియున్నారు ఇంక్వైరియయిన వారు సదరు తేదీలో పాటు పెట్టుకోవచ్చునని యిందుమూలముగా తెలియజేయడమయినది.

E. Dasarathrama Reddy,
Plaintiff's Advocate.

1-వ పేజీ కొరవ.

ల్లోను వ్యవహారములలో గాని స్త్రీ పురుషులకు సమానమైన హక్కులుండవలెనని కాంగ్రెసు ఆశించును. జాతీయోద్యమములో పాల్గొని భారత స్త్రీలు చేసినసేవ ప్రశంసాపాత్రము. స్వతంత్ర భారతమున పురుషులతో పాటు స్త్రీలకును సమానమైన హక్కులను విధులను కలిగి ప్రజాధర్మమును నిర్వహింప గల్గుటెంతయు వాంఛనీయము.

హరిజనులు.

అస్పృశ్యతా నివారణమునకు, హరిజనుల ఆర్థిక సాంఘికాభివృద్ధికి కాంగ్రెసు ఎంత ప్రాధాన్యమిచ్చుచున్నదో లోకమునకు విశదమే గాన వేరుగ చెప్పనక్కరలేదు. ఇతరుల వలెనే సమానమైన సౌకర్యములతో హరిజనులుకూడ అభివృద్ధి పొందవలెనని కాంగ్రెసు వాంఛించుచున్నది.

ఖద్దరు - గ్రామపరిశ్రమలు.

ఖద్దరు, గ్రామపరిశ్రమలు— వీని పోషణము కాంగ్రెసుకు ముఖ్యమైన విషయము సర్వవిదితము. పెద్ద పరిశ్రమల రక్షణము కూడ కోరవలెను. కాని ముఖ్యముగా, పారిశ్రామికుల యొక్కయు, ముడి పదార్థముల ఉత్పత్తి చేయువారియొక్కయు హక్కులు కాపుడల చేయబడును.

రాజకీయ నిర్బంధితులు.

ఇండియాలో ఇప్పుడు రాజకీయ నిర్బంధితుల యవస్థ కడు దుర్భరముగనున్న సంగతి యందరికి తెలిసిన విషయమే. కాంగ్రెసువారీ పరిస్థితిని చక్కజేయుటకు సర్వవిధముల ప్రయత్నించెదరు. ఖైదీల అధికారులు మామూలు ఖయిదీలను గూడ దయతో చూచునట్లుగా జైలు పరిపాలనా విధానము మార్పు చేయవలసియున్నది. ఇందుకు కాంగ్రెసు ప్రయత్నింపగలదు.

కమ్యూనలు అవార్డు

క్రొత్త చట్టములో నొకభాగమైన కమ్యూనలు అవార్డు విషయమై చాల వాదప్రతివాదములు చెలరేగినవి. కాంగ్రెసువారి యభిప్రాయము కొంతమందికి సరిగా అర్థముకాలేదు. కాంగ్రెసు క్రొత్తచట్టమును ఎప్పుడైతే పూర్తిగ నిరాకరించినదో, దాని యంతర్భాగమైన కమ్యూనలు అవార్డుకూడ నిరాకరించినట్లేయని వేరుగ చెప్పనక్కరలేదు. చట్టమునాట యుటుంచుడు. ప్రత్యేకముగ జూచినను కమ్యూనలు అవార్డు కాంగ్రెసుకు ఏమాత్రమును సమ్మతమైనది కాజాలదు. ప్రజాస్వామ్యతత్వమున కియ్యది కేవలము విరుద్ధము. వివిధ సంఘములలో నయ్యది చీలికలు కలుగజేయును. పటుత్వమైన జాతీయతాభివృద్ధిని నిరోధించును. భారతదేశముయొక్క ఐక్యతనే ఛేదించివైచును. భరతవర్షములోని యే సంఘము దానివలన నిజముగా లాభము పొందజాలదు. అయా సంఘములకు చిల్లరలాభములు కొన్ని కలిగిన కలుగుగాక; కాని, మొత్తముమీద దానివలన కలుగు నష్టము అపారము. ఈఅవార్డు ఏ సంఘములకు ఉపకారకముగ నెంచబడుచున్నదో ఆ సంఘములకే కట్టకడపటికి విషతుల్యమై పరిణమింపగలదు. ఇక దీనివలన లాభముపొందెదమ [illegible] లొక్కరే! ఇట్టి కమ్యూనలు [illegible]ట్లు కాంగ్రెసు కేవలము తటస్థభావము [illegible] పూనియుండగలదు! కాంగ్రెసు కమ్యూ[illegible] అవార్డును పూర్తిగ నిరసించుచున్నది. దాని [illegible] తొలగించవ గోరుచున్నది.

కాని యీ సాంఘికసమస్య అంతయుసంఘ[illegible] ల పరస్పర సహకారము [illegible], సౌజన్య

ముతోను పరిష్కరింపబడవలసి యున్నదని కాంగ్రెసు ఇదివరలో ననేకపర్యాయములు అభిప్రాయపడియున్నది. బ్రిటిషు గవర్నమెంటువారి దయతో ఒక సంఘమువారు వేరొక సంఘమువారికి నష్టదాయకముగా కొన్ని సాంఘికసౌకర్యములను పొందజూచుటవలన, సంఘములలో పరస్పర విద్వేషములు పెరుగును. ఉభయపక్షములలోని విద్వేషములవలన మూడవపక్షమగు బ్రిటిషు ప్రభుత్వమునకు లాభము. ఇది భారతజాతీయతకు అవమానకరమైన పరిస్థితి. స్వాతంత్ర్యోద్యమమునకు అననుకూలమైన సందర్భము. ప్రధానసమస్యనిది మరుగుపరచివైచును. కావున ఇట్టి విషయమునయందున, దేశము స్వాతంత్ర్యముననే ప్రాధాన్యము నొసగి పనిచేయవలెననియు, సర్వసమ్మతమైన సాంఘిక పరిష్కారమునకై పనిచేసికొనుచు రావలెననియు కాంగ్రెసు అభిప్రాయపడుచున్నది. అవార్డును మార్పించుటకు ఒక్క సంఘము మాత్రమే ప్రయత్నించుచు, వేరొకసంఘ మందులకు ప్రతిఘటనము చూపుచున్నప్పుడు, అవార్డు భాయపడు నేగాని, మారుట కటస్థించదు. ఏలయన, ఉభయసంఘముల సంఘర్షణము కారణముగా పెట్టుకొని అవార్డును అమలుజరిపించుటకు గవర్నమెంటువారికి అవకాశము కలుగును. ఒక్కపక్షమువారు మాత్రమే ఆందోళన సాగించుటవలన తగిన ప్రయోజనముండదు. అదిగాక, యీ సాంఘిక సమస్య ఎంతముఖ్యమైనదైనను, దారిద్ర్యము నిరక్షరాస్యత అను ప్రధాన సమస్యలకును దీనికిని ఏ మాత్రము సంబంధములేదు. పై తరగతులవారికి ఏ కొలదిమందికో గాని, జనసామాన్యమునకు దాని ప్రయోజనము వ్యర్థము. కర్షకులు, కర్మకారులు, వర్తకులు మొదలైనవారి దీనావస్థకు అదివచ్చి అడ్డుపడునదేమియు లేదు.

అధికార స్వీకార సమస్య.

కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరింపవచ్చునా కూడదా యన్న విషయము ఎన్నికల యనంతరమే తేల్చదగునని కాంగ్రెసు అభిప్రాయపడుచున్నది. ఈ విషయమై నిర్ణయమేమైనగానిండు, క్రొత్తచట్టమును నిరాకరించి అమలు జరుగనీయకుండ స్తంభింపజేయుటయే కాంగ్రెసువారి ఆశయము. ఇందు నిమిత్తమే ఫెడరలు విధానము అమలులోనికి రాకుండజేయుటకును కాంగ్రెసు గట్టి ప్రయత్నముల జేయును. ఫెడరలు విధానము సామ్రాజ్యతత్వ ప్రయోజనములను, ప్యూడలు తత్వప్రయోజనములను ఇండియాలో శాశ్వతముగ స్థిరపరచి వేయుటకై యేర్పడియున్నది. స్వాతంత్ర్యాభ్యుదయమున కడ్డుకోవలసిన ప్రతిబంధకము. రాష్ట్రములలోని శాసనసభా సభ్యులే ఫెడరలు శాసనసభ్యుల నెన్నుకొందురన్న విషయము గుర్తునందుంచుకొనవలయును. ఫెడరలు రాజ్యాంగముయొక్క భవితవ్యము రాష్ట్ర శాసనసభ్యులపై యాధారపడియున్నది.

హెచ్చరిక.

రాబోవు ఎన్నికలలో కాంగ్రెసునకే సర్వవిధముల సాయపడవలసినదిగ దేశీయుల నర్థించుచున్నాము. జాతీయ క్షేమము నాలోచించి, స్వాతంత్ర్య సమరము నపలక్షించి, కాంగ్రెసునకే తోడ్పడుడు. శాసనసభలలో కాంగ్రెసుసభ్యులు తగినంతపని చేయవలెననిన, అది వారి సంఖ్యాబలముపైనను, పార్టీనిర్బంధము పైనను, దేశము [illegible]గు ప్రోత్సాహము పైనను ఆధారపడియున్నది. కాంగ్రెసువారు అధికసంఖ్యాకులుగ శాసనసభలకు ఎన్నుకొనబడిన యెడల, వారు నూతన రాజ్యాంగవిధానముతో పోరాడి, స్వాతంత్ర్య సమరము

నడుపగలరు కాంగ్రెసుకు వ్యతిరేకముగా పని చేయు ప్రతిపార్టీయు, తెలిసియో తెలియకయో, స్వకీయమైన భారతజాతిని బలహీనముగ నొనర్చుచు, భారతజాతియు క్షేమమునకు విరుద్ధములైన శక్తులకు మరింత బలమిచ్చిన దగుచున్నది. అన్ని పార్టీలు కలిసి కొనసాగింపవలసిన దీ జాతీయసమరము. దేశప్రజను నానాటికి దారిద్ర్యకూపములోనికి కూలద్రోయుచున్న శక్తుల పీడనమునుండి దేశమును రక్షింపవలసియున్నది. ప్రజాసామాన్యముయొక్క క్షేమమే ప్రధానలక్ష్యముగా, బలవత్తరమైన, సుస్థిరమైన, సంఘీభావ సమన్వితమైన ఏకజాతిని సృష్టింపవలసియున్నది. ఈలక్ష్యములను మనమునందుంచుకొనినట్టి అన్ని తరగతుల వారికి, అన్ని సంఘములవారికి కాంగ్రెసు కూడలి స్థానము. భిన్నతెగలవారు, స్త్రీలు, పురుషులు కాంగ్రెసు జెండాక్రింద నిలువబడి అనేకకష్టములకోర్చి అనేకనష్టము లనుభవించియున్నారు. కాంగ్రెసుకొరకు కోటికిని దేశభక్తులు మన దేశీయులు స్థిరబుద్ధితో, శాంతచిత్తముతో కష్టపరంపరల ననుభవించుచునే యున్నారు. ఇట్టి కాంగ్రెసుకొరకు, కాంగ్రెసునకు ప్రియతమమైన దేశముకొరకు, దేశమునకు లక్ష్యభూతమైన స్వాతంత్ర్యము కొరకు, ప్రజలందరు విశ్వాసముతోను ఉత్సాహముతోను నడుములు బిగించి కార్యరంగమున ప్రవేశింతురుగాక.




అనాల్‌జిన్ (రిజిష్టర్డు)

దీర్ఘకాలపు తలనొప్పి, పాంటితలనొప్పి, ఆమవాతము, పంటినొప్పి, నడుమునొప్పి, వాపులు దగ్గులు, పడిశెము, సంధి స్థంభనము, బెణుకులు గాయములు మొదలగు నొప్పలచే బాధపడెదరు. వీటికన్నిటికి అనాల్‌జిన్ దివ్యౌషధము. అన్ని మందులషాపులలో దొరకును.

సీసా 1-కి రు 0-6-0. హోల్ ఏజంటు:- యం. ఎ. శేషగిరిరావు, అల్లూరు, నెల్లూరుజిల్లా.

లోధ్ర

గర్భాశయరోగ నివారిణి.



స్త్రీలకు గలుగు ముట్టుశూల, బహిష్టి కాకుండుట, అకాలబహిష్టి, మైల జాస్తిగాను తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధము, మూత్రకావాతము, కీళ్ల నొప్పులు, అరికాళ్లు అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మ వ్యాధులను కుదుర్చును. స్త్రీలపాలిట 'లోధ్ర' వరప్రసాదము, కల్పవృక్షము, కామధేనువు, కొంగుబంగారము, రత్నఖచిత యాభరణ [illegible] ప్రదాయిని యని, వాడినవారు పలువిధములుగ స్తోత్రము చేయుచున్నారు.

కేసరికుటీరం - ఎగ్మూరు - మదరాసు.

ఏజంట్లు: సీతారాం జనరల్ స్టోర్సు—బెజవాడ.

నకలు మందును చూచి మోసపోకుడు

40 సం||లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధిని.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు, నొప్పుల బారకొలును, పొట్ల పోగొట్టును, బెణుకుల ఛేదించును, వాపుల దూపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు, బొంబాయి, కలకత్తా.



Printer Publisher, and Editor— N. Venkatarama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk, Nellore.